మందకొడిగావున్న ఆ శరీరాన్ని ఎక్కడో విడిచిపెట్టిన ఒక అంతరిక్షనావలోకి తీసుకెడుతుంది.

పరిభ్రమిస్తున్న ఆ అంతరిక్ష నావలో, మరో లోకపు శక్తి రూపం మేజర్ మూర్తిలాల్ పైన అనేక టెస్టులు చేస్తుంది.

భవిష్యవాణి చెప్పిన వ్యక్తి ఇతడేనా?

అతని ఆత్మ పవిత్రమేనా?

అతడి మనసు దిట్టమేనా?

సహాయం కోసం లోకపు ఆర్తనాదానికి జవాబు ఇతడేనా?

ఈ సాహసకృత్యాన్ని చేసేందుకు అతడు తగునా?

అతడు మంచికోసం పోరాడగలడా?

చూస్తే అలాగే అనిపిస్తోంది...

కాని మొదట అతన్లో పరివర్తన తీసారి ఇలా...



ఈ భూమిని పరిరక్షించే పిలియన్ గార్డియన్స్ గాలించేది ఈ అతీత వ్యక్తి కోసమే. దురాశ, ద్వేషం, క్రూరత్వం, అహంకారంతో చల్లని భూమాతను విధ్వంసించే అవాంతరాన్ని మట్టుపెట్టే ఏకైక శక్తి ఇది.
గోళం








జీ-మేన్, స్పెషల్ ఫార్ములా పార్లే-జీ బిస్కట్స్‌నుంచి తన శక్తులని పొందుతాడు.

Parle G

ఘాతుక కృత్యాలతో తలపడనప్పుడు, జీ-మేన్ యొక్క ఉనికి మేజర్ సూర్యరాజ్, స్కూల్‌లో ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్. విద్యార్థులు అతన్ని ప్రేమిస్తారు, గౌరవిస్తారు.


ఎక్కడో 1000 కిలోమీటర్ల భూభాగంలో... మేజర్ హూర్గ్లాస్ ఫుట్‌బాల్ గేమ్‌ని రిఫరీ చేస్తున్నారు
కమాన్ వికీ,
విరెప్పస్‌కి బాల్ పాస్ చెయ్యి


అకస్మికంగా జీ-బ్యాండ్ బ్లిప్ చేస్తుంది.
BLiP
BLiP


జీ బ్యాండ్
ప్రపంచంలోని నేరాలను గూర్చి హెచ్చరించే
ప్రత్యేకమైన మణికట్టి పట్టీ.
BLiP


ఈ పిక్నిక్ బాగుంది కదూ.
ఈత కొట్టినట్లుగా.
టక్ టక్ అయిపోయారా
హో టక్ టక్ అయిపోయారా.

సూర్యరాజ్, తనకి
నచ్చిన శక్తినిచ్చే ఆహారం
పార్ - జీ - ప్యాక్
లోంచి తింటున్నాడు.
టెలిశీన్ కుతంత్రాన్ని
వమ్ము చేయడానికి
ఆ శక్తి అంతా
కావాలి అతడికి.




[illegible]







మంటలు చెలరేగే ఒక అగ్నిగోళం మెరుపు వేగంతో ఆ ద్వీపంవైపు విజృంభిస్తోంది. అంటే సెకండుకు 300,000 కిలోమీటర్లుగా.



ఆ అంతలో గల, ముందుగా హెచ్చరించే వ్యవస్థలు ఐక్యంగా పనిచేస్తున్నట్టున్నాయి. టెలోలీన్ దగ్గరున్న తరిఫీదైన కమాండోలు, గోలాలా టీ-మీన్ కోసం సిద్ధంగా ఉన్నారు.



వాళ్లు అనుకోలేదు అగ్నిగోళం తమపై పడుతుందని.

అది కూడా తమవాళ్ల మధ్యన

DOOM




...దాని బలం పెరుగుతుంది.





జీ-మేన్ 'స్టన్ రేస్'ని అతనిపై వదులుతాడు.

ZRAAK

స్టన్ రేస్ అనే

అపహరించబడిన పిల్లల్ని కాపాడటానికోసం జీ-మేన్ సమయానికి చేరుకుంటాడా? అందుకు 3వ భాగం కోసం ఎదురుచూడండి.

జీ-టవర్‌కి చేరుకుని టెరోలిన్‌తో పోట్లాడేందుకోసం జీ-మేన్‌కి తోడ్పడండి.







POWER SUPPLY





రామకృష్ణులు

నారాయు ణపురంలోవున్న ధనవంతుల్లో నర సింహం ఒకడు. అందరితో వుంచిగా మాట్లా, అడిగిన వారికి లేదనకుండా సహాయం చేస్తాడని, అయు నకూబరు న్నది.

ఒక రోజు ఉదయుం ఆయు న స్నానం చేసి, పై జకోసం ఇంటి వుందు న్న నందివర్ధనం పై లు కోస్తూండగా, "అయ్యగారూ, నవు స్కారం! నరసింహంగారంటే తవు రేగదండీ?" అంటూ ఒక పన్నెండేళ్ళ కుర్రాడు వచ్చాడు.

"అవును, నువ్వెవరివి? ఏంకావాలి నీకు?" అని అడిగాడు నరసింహం.

"నాబరు కష్ణుడు. వీ ఇంట్లో పనికావాలి అయ్యగారూ!" అన్నాడు కుర్రాడు విన యుంగా చేతు లు జోడించి.

నరసింహం నవ్వి, "నువ్వేం పనిచేయు గలవూ కష్ణా?" అని అడిగాడు.

"ఏ పని చెప్పినా చేస్తాను. చిన్నప్పుడే అవ్మూ నాన్నా పోయూరు. వూ వుయ్య ఇంట్లో పెరిగాను. వూ అత్తయ్య ఇంటి పనంతా నాతోనే చేయుంచేది. వాళ్ళ పిల్లలు పెద్దవాళ్ళవడంతో ఖర్చు పెరిగిందని, నాదారి నన్ను చూసుకో వున్నారు. వూ ఊళ్ళో వీ గురించి గొప్పగా చెప్పుకుంటారు. అందుకే మీ ఇల్లు వెతు క్కుంటూ వచ్చాను," అన్నాడు కష్ణుడు.

నరసింహం కాస్సేపు ఆలోచించి, "నీకివ్వ డానికి వూ ఇంట్లో పనేంలేదు. నువ్వు చదువు మా కుంటానంటే చదువు చెప్పిస్తాను," అన్నాడు.

కష్ణుడు చప్పున నరసింహం కాళ్ళ వీద పడి, "నాకు చదువంటే ప్రాణం! ఈ సంవత్స రవే వూ అత్తయ్య, నా బడివూ నిపించేసింది," అన్నాడు కళ్ళల్లో నీళ్ళు తిరుగుతూ ఉండగా.

నరసింహం, లోపలి గదిలోవున్న అదే ఈడు వాడయున తన కొడుకు రావుుడిని పిలిచి, "ఈ అబ్బాయి పేరు కష్ణ. నీతోపాటు నీగది లోనే వుంటాడు. నీతో బడికి తీసుకెళ్ళు. నేను పంతులు గారితో వూట్లాడతాను," అన్నాడు.

"అలాగే, నాన్నా!" అంటూ కష్ణుడిని తనగదిలోకి తీసుకుపోయూడు రావుుడు.

మాచిరాజు కామేశ్వరరావు



నరసింహం భార్య భాగేశ్వరికి ఇది ఏ మాత్రం నచ్చలేదు. ''ఎంతమంది అనాథలను, ఇలా చేరదీసి పోషించగలం?'' అన్నది కోపంగా.

''చూద్దాం!'' అంటూ నిట్టూర్చాడు నరసింహం.

కృష్ణుడు ఇంటి పనిలో భాగేశ్వరికి సహాయపడుతూనే, రాముడితో బడికి వెళ్ళి చదువుకునేవాడు. కృష్ణుడు తన తరగతిలో చేరనంత కాలం, రాముడు ఏ పరీక్ష పెట్టినా ప్రథముడుగా వచ్చేవాడు. ఇప్పుడు రాముడికి ఏ పరీక్షలో అయినా ద్వితీయ స్థానంతో సరిపెట్టుకోవలసివచ్చింది. అన్ని పరీక్షలలోనూ, కృష్ణుడిదే ప్రథమ స్థానం.

ఇది గమనించిన నరసింహం, ''కృష్ణుడు నీకన్నా తెలివైనవాడు. నీకు తెలియనివి వాడిని అడిగి చెప్పించుకో,'' అన్నాడు రాముడితో.

తండ్రి అలా అనడం ఎంతో అవమానంగా తోచింది, రాముడికి. వాడొక రోజు తల్లితో, ''అమ్మా, ఆ కృష్ణుడిని ఇంట్లోంచే కాదు, బడిలోంచి కూడా పంపించెయ్యండి. నేనే తరగతిలో ప్రథముడిగా ఉండాలి,'' అన్నాడు.

భాగేశ్వరి ఆ మాటలకు నెత్తిబాదుకుని, ''నేను మొదట్నుంచే, ఈ తద్దినాన్ని ఇంట్లోకి తీసుకురావద్దన్నాను. మీ నాన్నకు నా మాట అంటే లక్ష్యం లేదు!'' అన్నది.

తర్వాత ఆమె పెరట్లో బాదం చెట్టుకింద కూర్చుని చదువుకుంటున్న కృష్ణుడి దగ్గరకు వెళ్ళి, ''ఒరే, కృష్ణా! తరగతిలో ఏ పరీక్ష పెట్టినా నువ్వు ఒక ప్రశ్నకు జవాబు రాయకుండా వదిలెయ్యి, తెలిసిందా?'' అన్నది.

''నాకు అన్ని ప్రశ్నలకూ జవాబులు తెలుసు, అమ్మగారూ!'' అన్నాడు కృష్ణుడు, ఆశ్చర్యంగా భువనేశ్వరి ముఖంలోకి చూస్తూ.

''అయినా సరే! ఇకపై ప్రతి పరీక్షలోనూ ఒక ప్రశ్నకు సమాధానం రాయకూడదు. అంతే,'' అన్నది భాగేశ్వరి కరకుగా.

ఆ తర్వాత అన్ని పరీక్షలలోనూ రాముడికి ప్రథమ స్థానం, కృష్ణుడికి ద్వితీయ స్థానం రాసాగింది. ఈ మార్పు పంతులుగారికి ఆశ్చర్యంకలిగించింది. తరచి తరచి అడిగి, కృష్ణుడి ద్వారా సంగతంతా తెలుసుకున్న ఆయన, కృష్ణుడికి ప్రత్యేక పరీక్ష పెట్టి, వాణ్ణి పైతరగతికి పంపించేశాడు. తరగతిలోంచి కృష్ణుడు వెళ్ళిపోవడంతో ఎంతో ఆనందం కలిగింది, రాముడికి.

పంతులుగారి ద్వారా జరిగిందేమిటో తెలుసుకున్న నరసింహం, ఆయనతో, ''మీ ర


చేసీన వినివల్ల క ష్ఠి డికి న్యాయు ం జరిగింది, అయ్యి తే రాపు డ్రు నష్టిపాయూ డ్రు .పిక్కవారిని చూ సీ ఈర్ష్యపిడకూడదని, రాపు డ్రు గ్రీం చాలి. తెలియనివి ఎవరినైనా అడిగి తెలుసు కోవడంలో తప్పులేదనీ, వు నిషీ వూ నసీకంగా ఎదగడానికి పోటీ అనేది తప్పని సిరిగామూడా లనీ, రాపు డికి తెలియూ లి. రాపు డ్రు వు ంచి బాలు డ్రు గా ఎదిగే ప్రియు త్నం పూ రే చేయూ లి, పింతు లు గార్లూ!'' అన్నాడ్రు .

ఇందు కు పింతు లు గార్ల కొబిమాలిలో చించి, ''సిరే, రాపు డికి కూడా నష్టిం జర క్కుండా చూ స్తాన్ర ,'' అన్నాడ్రు .

ఆ రోజు తరగతిలో పింతు లు గార్ల , ఒక కథ చెప్పాడు: అనగనగా ఒక రాజు. ఆయ నకు ఒక్కడే కొడ్రు కు. ఈ యు వరాజు గ్ర ఫ్రీమా స్వారీలో దిట్ట. తరచు గా గ్ర ర్రాన్ని అడవిలో దౌడ్రు తీయ్యి ంచేవాడ్రు . అతణ్ణి, తవు గ్ర ర్రా లతో అందు కోవడం, పిరివారంలో ఎవరికీసాధ్య పిడేదికాధ్రు . అందర్రూ గ్ర ఫ్రీమాస్వారీలో యు వ రాజును వి ంచిన వాళ్ళ్ళ లేరని పొగడు తూ ండేవాళ్ళ్ళ.

ఒకనాడ్రు అన్ర కోకుండా యు వరాజుకు, కోయు లనాయు కుడి కొడ్రు కుతో పిరిచయు మైంది. ఆ కోయయువకుడు, యువరాజు కన్నా వేగంగా, గ్ర ఫ్రీమాస్వారీ చేసువాడ్రు . ఇప్పిుడ్రు పిరివారంలోని వాళ్ళ్ళ అతణ్ణి వు రింతగా పొగడసాగార్ర . అది యు వరాజుకు నచ్చలేద్ర . ఈర్ష్యతో అతడి వు నస్సు రగిలిపాసాగింది.

ఒకసారి కోయు యు వకుడ్రు , యు వ రాజుతో, ''గుర్రాన్ని వేగంగా పరిగెత్తించడమే కాధ్ర , నీకు వు రికొన్ని ఒడ్రు పిూలు కూడా నేర్ప్పతాన్ర ,'' అన్నాడ్రు .



''నీ దగ్గర నేర్చుకునే ఖర్మ నాకు పట్టలేదు. నాకు పోటీదార్లంటేగిట్టదు. ఇకపైనా కంట పడకు!'' అన్నాడు యువరాజు కోపంగా.

ఆ తర్వాత ఒక రోజున యువరాజు, తన పరివారం నుంచి వేరు పడి, అడవిలో చాలా దూరం వెళ్ళాడు. కోయ యువకుడు కొండ దేవతకు మొక్కుకుని, గుర్రం మీద వస్తూ యువరాజును పలకరించబోయాడు. కానీ, యువరాజు అయిష్టంగా ముఖం తిప్పు కున్నాడు. అంతలో పొదలచాటు నుంచి, ఒక చిరుతపులి గాండ్రిస్తూ వాళ్ళకేసి దూకింది.

యువరాజు వెంటనే ఒరలోంచి కత్తిదూయ బోయాడు గాని, గుర్రంబెదిరి, అతడిస్వాధీనం తప్పి చెట్ల మధ్య అటూ ఇటూ పరిగెత్త సాగింది. చిరుతపులి దాన్ని వెంబడించింది. ఐతే, ఈ లోపల బెదిరిన తన గుర్రాన్ని, కోయ యువకుడు కళ్ళాలను బిగించి పట్టుకుని అదుపుచేసి, జీను నుంచి వేళ్ళాడుతున్న బళ్ళాన్నిలాగి గురిగా చిరుతపులి కేసివిసి రాడు. బళ్ళెం దానివెన్నులో దిగింది. చిరుత పులి పెద్దగా ఒకసారి గాండ్రించి కింద పడి గిలగిలా తన్నుకోసాగింది. యువరాజు వెను తిరిగి చూసి, జరిగిందేమిటో గ్రహించి, గుర్రాన్ని కోయ యువకుడి దగ్గరకు నడిపి, ''నువ్వా గుర్రపుస్వారీలో గొప్ప ఒడుపులు నేర్చినవాడివేకాదు, నిలువెత్తు స్ఫూర్తిని కూడా ఎరిగినవాడివి. నా ప్రాణంకాపాడావు. నాకు తమ్ముణ్ణి!'' అన్నాడు.

ఈ కథ చెప్పి పంతులు గారు, ''చూశారా! యువరాజు, కోయ యువకుడి దగ్గర గుర్రపు స్వారీలో మెళకువలు తెలుసుకుని ఉంటే, చిరుతపులిని ఎదిరించడంలో విఫలుడయ్యే వాడు కాదు గదా! మనిషి ఆ జన్మాంతం విద్యార్థే. తెలియని విషయాలు, తెలిసినవాళ్ళను అడిగి తెలుసుకోవడం చిన్నతనంగా భావించకూడదు. మనలో ఈర్ష్య మనకే ప్రమాదాన్ని తెచ్చిపెడు తుంది. మనం ఎదగాలంటే, మనపక్కనవున్న కంటే అన్ని విషయాల్లో ఉన్నతుడైనవాడుండాలి. పోటీతత్వం ఉన్నప్పుడే మనం పైకిరాగలం!'' అన్నాడు రాము ది ముఖకవళికలు గమనిస్తూ.

మర్నాడు రాము, పంతులు గారితో, ''నాక్కూడా ప్రత్యేకపరీక్ష పెట్టి, పైతరగతికి పంపించండి. నేను కృష్ణుడితో పోటీపడి చదవాలనుకుంటున్నాను,'' అన్నాడు.

రాము డిలో వచ్చిన మార్పుకు, పంతులు గారు ఎంతో సంతోషించాడు.






ప్రపంచ శాంతి జ్యోతి

ఏథెన్స్ నగరంలో ఆగస్ట్ 13వ తేదీ ప్రారంభం కానున్న 28వ ఒలింపిక్ క్రీడల ఆర్గనైజింగ్ కమిటీ మన దేశానికి అరుదైన గౌరవం కల్పించింది. మొట్టమొదటి సారిగా మనదేశం ఒలింపిక్ టార్చ్ రిలేకి ఎంపికచేయబడింది. గత మార్చ్ నెల 25వ తేదీ ఒలింపియాలో ప్రజ్వలనం చేయబడిన ఒలింపిక్ జ్యోతి ఐదు ఖండాల ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించింది. జూన 10వ తేదీ ఢిల్లీలో టార్చ్ రిలే జరిగినప్పుడు, వేలాది క్రీడాభిమానులు ఆనందోత్సాహాలతో ఉప్పొంగారు!

క్రీడోత్సవాల సమయంలో జ్యోతి ప్రజ్వలనం చేసే సంప్రదాయం క్రీ.పూ. 776వ సం.లో ప్రారంభమై దాదాపు 1,100 సంవత్సరాలు కొనసాగింది. ఒలింపిక్ క్రీడలు మళ్ళీ ప్రారంభంకావడానికి ప్రపంచం మరో 1,500 సంవత్సరాలు అంటే 1896 వరకు కాచుకోవలసి వచ్చింది. 1928 ఆమ్‌స్టర్‌డాంలో గేమ్స్ జరిగినప్పుడే ప్రప్రథమంగా ఒలింపిక్ జ్యోతి ప్రజ్వలనం జరిగింది. 1936 బెర్లిన ఒలింపిక్ సమయంలోనే టార్చ్‌రిలే ప్రారంభించబడింది.

జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి 11 మంది పూజారిణులు హాజరవుతారు. పుటాకారదర్పణం ద్వారా పడే సూర్యకిరణాలు నిప్పును పుట్టించి జ్యోతి ప్రజ్వలనం జరిగేంతవరకు ప్రధాన పూజారిణి జ్యోతిని పట్టుకుని నిలబడుతుంది. ఆ తరవాత జ్యోతిని కాలి నడకతో క్రీడా ప్రాంగణానికి తీసుకువెళతారు. ఒలింపిక్ జ్యోతితో ఉన్న కాగడాను పట్టుకుని ఒక క్రీడాకారుడు కొంతదూరం పరిగెత్తి, దానిని మరొక క్రీడాకారుడికి అందిస్తాడు. క్రీడోత్సవాలకు ఆతిథ్యమిచ్చే దేశానికి చెందిన ప్రముఖ క్రీడాకారుడు చివరగా జ్యోతిని అందుకుంటాడు. ఆ క్రీడాకారుడు లేదా క్రీడాకారిణి ఒలింపిక్ జ్యోతితో క్రీడామైదానం చుట్టూ ఒకసారి పరిగెత్తివచ్చి, దాంతో అక్కడి దీపస్తంభాన్ని ప్రజ్వలనం చేస్తారు. క్రీడోత్సవాలు పూర్తయ్యేదాకా ఆ జ్యోతి వెలుగుతూనే ఉంటుంది. ఆ తరవాత సంప్రదాయబద్ధంగానే ఆర్పుతారు.



"జ్యోతిని అందుకుని, అందిద్దాం; ప్రపంచాన్ని సమైక్య పరుద్దాం!" అన్నదే ఈ సంవత్సర క్రీడోత్సవాల నినాదం.

"జ్యోతిని ఢిల్లీకి తీసుకురావడం ద్వారా, ఒలింపిక్ ఉద్యమానికి భారతదేశం ఇచ్చిన చేయూతను గర్తిస్తున్నాం. తమ దేశానికి (ఏథెన్స్) ఒలింపిక్ క్రీడల ఆగమనాన్ని భారతీయులందరూ సమధికోత్సాహంతో వేడుకలు జరుపుకోవాలని పిలుపునిస్తున్నాం," అని క్రీడోత్సవాల ఆర్గనైజింగ్ కమిటీ ప్రకటించింది.

విదేశ పూర్వగాథలు : గ్రీకు పురాణగాథ

కొండమీది వింతరాక్షసి

అతి ప్రాచీనమైన థేబ్స్ ప్రాంత సమీపంలో వు లు మితిరు గు తూ న్న ఎడారి వూ ర్గాన్ని ఆను కుని ఒక చిన్న కొండ ఉండేది. ఆ కొండ వీు ద ఒకానొకప్పుడు భయంకరమైన ఒక వింతప్రాణి కూర్చుని ఉండేది.

సింహశరీరం, స్త్రీ తల, పెద్ద పెద్ద పక్షి రెక్కలు కుక్కకాళ్ళు, పాము తోక కలిగిన ఆ విచిత్ర ప్రాణిని అందరూ రా^సీ అని భావించేవారు.

కొండనాను కునిమున్న బాటగుండా అరు దుగా ఒకరిద్దరు ప్రయాణీకులు నడిచివెళు తూండేవారు. అలా ఒంటరిగా వెళ్ళే బాట సారులను అక్కడే ఆగమని ఆ రా^సీ గట్టిగా కేక వేసేది.



దాని భీకరమైన కంఠధ్వని విని హడలి పోయే బాటసారి దాని విచిత్ర రూపం చూసి మరింత వణికి పోయేవాడు.

'నేను అడిగే ప్రశ్నకు సమాధానం చెబితే తప్ప, నీకు ఈ మార్గంలో నడిచే హక్కులేదు. నా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా ఇక్కడి నుంచి తప్పించు కోలేమాసూ ర్యాస్తమయం వరకు నీకు గడు మిస్తాను. ఆలోగా సమా ధానం చెప్పకపోయావో, నీ ప్రాణాలు దక్కవు'' అని హెచ్చరించేది.

బాటసారి ఆ ప్రశ్న ఏమిటి? అన్నట్టు చూసేవాడు.

''ఉదయం నాలుగు కాళ్ళ మీద, పొద్దెక్కే కొద్దీ రెండు కాళ్ళ మీద, సాయంకాలం మూడు కాళ్ళ మీద నడిచే ప్రాణి ఏది?'' అని అడిగేది రా^సీ.

రా^సీ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేని బాట సారి దిక్కుతోచక భయంతో విల

విలలాడి పోయే వారు. సూర్యుడు అస్తమించి వెలుగురేఖ మాయంకాగానే, రాక్షసి కొండపై నుంచి బాటసారి మీదికి దూకి పట్టుకుని ఛిన్నాభిన్నం చేసి హతమార్చేది.

ఇలా కొన్ని వందల సంవత్సరాలు గడిచి పోయాయి.

ఆఖరికి ఒకరోజు వీరాధివీరుడు ఈడిపస్ ఆ మార్గం గుండా రావడం తటస్థించింది. రాక్షసి కళ్ళు ఆ యువకుడి మీద పడగానే, యథా ప్రకారం మొదట హెచ్చరించి, తన మామూలు ప్రశ్నను అడిగింది.

ఈడిపస్ మందహాసం చేసి, "బామ్మగారూ, నీ కపట ప్రశ్నకు సమాధానం నేనే!" అన్నాడు.

"ఏమిటి నువ్వంటున్నది?" అన్నది రాక్షసి ఆశ్చర్యంతో.

"నేను అంటే మానవుడు! జీవిత ఉదయ కాలంలో అంటే శిశువుగా ఉన్నప్పుడు మనిషి నాలుగు కాళ్ళ మీద నడుస్తాడు. అంటే రెండు కాళ్ళతోపాటు చేతులను కూడా కాళ్ళుగా ఉపయోగిస్తాడు. పొద్దెక్కే కొద్దీ అంటే అతడు పెరిగే కొద్దీ, రెండు కాళ్ళ మీద నడుస్తాడు. జీవన సాయం సమయంలో అంటే ముసలితనంలో నడవడానికి మూడో కాలు – అంటే, ఊతకర్ర సాయం కావలసివస్తుంది. అందుకే నేను అంటే మనిషి సమాధానం!" అన్నాడు వీరుడు.

ఆ సమాధానం వినగానే రాక్షసి కింద పడి విలవిలా తన్నుకుంటూ ప్రాణం విడిచి, మాయమైపోయింది.


ఆ రాక్షసి పేరు 'స్ఫింక్స్.' అంటే స్త్రీ తలగల సింహరూపం. ఆమె అడిగిన ప్రశ్న స్ఫింక్స్ నిగూఢ ప్రశ్నగా, ప్రహేళికగా పేరు గాంచింది. ప్రపంచ పురాణ గాథలలో ఇది చాలా ప్రముఖమైన ప్రహేళిక.



తనను తాను తెలుసుకోనందువల్లే మనిషి మరణిస్తున్నాడని ఇది మనకు తెలియజేస్తోంది. మనిషి తనను తాను గ్రహించినప్పుడు, అసలైన ఆత్మజ్ఞానం పొందినప్పుడు నిజానికి ఆత్మ మరణం లేనిదన్న, అమరమైనదన్న అనుభూతిని పొందగలడు. మరణం అన్నది మిథ్య అని గ్రహించగలడు. ఈ గాథలో మరణానికి ప్రతీకగా చెప్పబడ్డ 'స్ఫింక్స్'లాగే మరణం నిజంకాదనీ, మిథ్య అనీ గ్రహించగలడు.

ఈ కథ అందించే ఆత్మ అమరం అన్న సందేశాన్నే మన భారతీయ ఉపనిషత్తులు కూడా చాటడం విశేషం. ఆత్మ మరణం లేనిది అమరం! నిత్యం! సత్యం! తనను తాను తెలుసుకోలేని అజ్ఞానమే మరణానికి కారణం! తనను తాను తెలుసుకుంటే మరణమే లేదు!

–(ఎం.డి)



కోటలో కుక్కలు

బ్రహ్మదత్తుడు కాశీరాజ్యాన్ని పాలించే కాలంలో, బోధిసత్వుడు నగరానికి సమీపాన గల రుద్రభూమిలో శునకంగా జన్మించి, వందలకొలది శునకాలకు పెద్దగా ఉంటూ వచ్చాడు.


ఒకరోజున రాజు తన రథం మీద విహారానికి వెళ్ళి, సూర్యాస్తమయ సమయంలో కోటకు తిరిగి వచ్చాడు. పరిచారకులు రథపు గుర్రాలను శాలకు తోలుకుపోయి, రథాన్ని రాజుగారి మేడపక్కన ఉన్న ఆవరణలో వదిలారు. ఆ రాత్రి పెద్ద వర్షం కురిసి, రథం బాగా తడిసిపోయింది. కొంతసేపటికి కోటలోని రాజుగారి పెంపుడు కుక్కలు మేడ దిగివచ్చి, రథానికి ఉన్న తోలు సామగ్రిని సాధ్యమైనంత వరకు కొరికి తినివేసినై.

మర్నాటి ఉదయం పరిచారకులు రాజు వద్దకు పోయి, సంగతి చెప్పారు. రాజు పట్టరాని కోపంతో, "కుక్కలు నా విహార రథానికే హాని చేసినయ్యా! వాటికి అంతటి పొగరా? నగరంలో కనబడిన కుక్కనల్లా చంపెయ్యండి," అని ఆజ్ఞాపించాడు.

రాజాజ్ఞతో రాజ్యంలోని కుక్కల వధ ప్రారంభమయింది. కొన్ని కుక్కలు రాజసేవకులను తప్పించుకుని, బోధిసత్వుడు ఉండే రుద్రభూమికి పోయి, "అయ్యా, రాజుగారి రథానికి కట్టిన తోలు పరికరాలను ఏవో కుక్కలు కొరికి తిన్నవట. రాజుగారు కనబడిన కుక్కనల్లా చంపమని ఆజ్ఞాపించారు," అని చెప్పినై.

బోధిసత్వుడు వాటి మాటవిని చాలా విచారపడ్డాడు. కోటలో ఉన్న రథం దగ్గరకు బయటినుంచి కుక్కలు వెళ్ళే అవకాశం లేదు. ఆ ప్రాంతాన అహోరాత్రాలు కాపలా వాళ్ళుంటారు. కనక, రథానికి కట్టిన తోలు పరికరాలను కోటలో ఉన్న కుక్కలే తిని ఉండాలి! నేరం చేసిన కుక్కలను రాజుకు పట్టి ఇచ్చి, నా పరివారపు కుక్కలను రక్షించుకోవాలి, అనుకున్నాడు బోధిసత్వుడు.

అయున కుక్కలతో, ''వీు రేవీు భయు పడకండి. నేను, రాజు దగ్గిరకు వెళ్ళి వచ్చే వరకూ ఇక్కడే ఉండండి,'' అని చెప్పి, ''ధర్మం జయ్యి ంచు గాక! రాజు న్యాయు ం పాలించు గాక!'' అని వు నసు లో అను కుంటూ కోటకు వెళ్ళాడు.



ఆ సవు యు ంలో రాజు సభావు ంటపంలో సింహాసనం వీు ద కూర్చుని, న్యాయ విచారణ చేస్తూ తీర్పులిస్తున్నాడు. బోధిసత్వుడు సింహాసనం కింద గా దూ రి పోయి, రాజు వు ందు నిలబడ్డాడు. భటు లు ఆయు న్ని పట్టుకోబోయూ రు. కాని, రాజు వాళ్ళను వారించాడు.

బోధిసత్వుడు, రాజుకు నవు స్కరించి, ''వు హారాజా, రాజ్యంలోని కుక్కలన్నిటినీ చంపవు ని ఆజ్ఞాపించారట. అందు కు కారణం ఏవు టి?'' అని అడిగాడు.

''అవి వూ రథానికి కట్టిన తోలు పిరి కరాలన్నిటినీ తిని వేసినై. అందు కే అలా ఆజ్ఞ ఇవ్వవలసి వచ్చింది,'' అన్నాడు రాజు.

''ఆ నేరం చేసిన కుక్కలేవో తవు కు తెలు సా?'' అని అడిగాడు బోధిసత్వుడు.

తెలియ దన్నట్టు రాజు తల అడ్డంగా ఊపాడు.

బోధిసత్వుడు, ''వు హారాజా, నేరం చేసిన కుక్కలేవో తెలు సు కోకుండా, వూ క ఉవు్మ డిగా రాజ్యంలోని కుక్కలన్నిటినీ చంపవు ని ఆజ్ఞాపించటం, ఏం న్యాయ ం? వీు భటు లు కుక్కలన్నిటినీ చంపుతారా లేక కొన్నిటి నేవై నా ప్రాణాలతో వదు లు తారా?'' అని అడిగాడు.

''రాజ్యంలో వున్న కుక్కలను చంపవు ని ఆజ్ఞ ఇచ్చాను. కోటలో వూ పెంపకంలో వున్న కుక్కలకు ఎటు వంటి హాని జరగదు,'' అన్నాడు రాజు.

''వీు కు నేరం చేసిన కుక్కలేవో తెలియ దు. అయి నా, కోటలో వున్న వాటిని వదిలి, వి గతా కుక్కలను చంపవు ని ఆజ్ఞాపించారు. వీు రు ప˘పాతం, ద్వేషం, అవివేకం, భయ ం అనే నాలు గు అవగు ణాలతో బాధపడు తు న్నారు. ఇవి ఏవూ త్రం ప్రజా వూ న్ని కాం˚ంచే రాజు కుండవలసిన ల˘ణాలు కావు'' అన్నాడు బోధిసత్వుడు.

రాజు కొంచెం సేపు వక్షనంగా ఆలోచించి తలపంకించి, ''అయి తే, నీ బు ద్ధిబలం ఉపయో గించి, వూ రథపుతోలు సావు గ్రిని కొరికి తిన్న కుక్కలేవో చెప్పగలవా?'' అని అడిగాడు.

''ఆ నేరం చేసీనవి కోటలో వీ పేంపకంలోవున్న కుక్కలే. ఆ సింగతి ఠు జువూ చేయ్యు గలన్ను,'' అన్నాడ్రు బోధిసిత్వ్యుడ్రు.

''ఏదీ రుజువు చెయ్యి, నా ఆజ్ఞను తక్షణం ఉపిసింహిరించు కుంటాన్ను,'' అన్నాడ్రు రాజు.

బోధిసిత్వ్యుడ్రు, రాజుతో కొంత వు జ్జిగా, గరికపొచలూ తెప్పించవు న్నాడ్రు. పిరిచారకుల్లు అవితేగానే, గరికపొచలన్ను ఠు బ్బించి, వు జ్జిగలో కలిపీ, కోటలోని కుక్కల చేత దాన్ని తాగింపిచేశాడ్రు.

ఒకటి, రెండ్రు ˊణాల్లు గడిచేంతలో కోటలోని కుక్కల్లు వాంతి చేసు కోవడం ప్రారంభించెన్నె అవి తిన్న తోలు వు క్కల్లు ఇంకా పై ర్తిగా జీర్ణం కానివి బయట పడసాగెన్నె.

ఇది చూ సీ అశ్చర్యపొత్రు న్న రాజుతో, బోధిసిత్వ్యుడ్రు, ''వు హారాజా, వీ పిరిచారకుల్లు, కుక్కలకు సిరిగా ఆహారం పేట్టనంద్రు వల్ల, అవి ఆకలికి తాళలేక, పొల్లు, వీ విహార రథమితోల్లు సావూ న్ను లన్ను కొరికి తిన్నవి. ఇది వాస్తివం!'' అన్నాడ్రు.

రాజు పిరవూ నంద భరితు డ్రై ''ఈయు న శ్రు నకరూ పింలో మన్న బోధిసిత్వ్యుడ్రు తప్పి, వేరెవ్వరూ కాదు,'' అని సభలోని వారికి చెప్పి, తన శ్వేతఛత్రాన్ని ఇచ్చి, బోధిసిత్వ్యుణ్ణి భక్తితో పై జించాడ్రు.

బోధిసిత్వ్యుడ్రు, రాజుకు ధర్మబోధ చేసీ ఠు ద్రబూ వి లో మన్న తన పిరివారాన్ని కల్లు సుకునేందుకు వెళ్ళాడు.

రాజు కోటలోని కుక్కల పోషిణ చూసువకులన్ను పిలిపించి విచారించగా, వాళ్ళ్ళు ధనం కొంత అపిహారిస్తూ, కుక్కలకు సిరిగా తిండిపేట్టటం లేదని తెలిసీంది. ఆయు న వాళ్ళన్ను తగ్గు విధంగా శి ˊంచి, కొత్తవాళ్ళకు కుక్కల పోషిణభారం ఇచ్చాడ్రు.

రాజు ఆనాటిన్ను ంచీ కోటలో మూడే కుక్కలకే గాక, రాజ్యంలోని కుక్కలన్నిటికీ, తగిన ఆహారం పేట్టడానికి కావలసీన సిద్ధు పొయ్యూ లన్నీ చేశాడ్రు.

ఆ తరవాత రాజు, బోధిసిత్వ్యుడి బోధల్లు వింటూ, తన జీవితంలో అనేక వుంచి కార్యాల్లు చేశాడ్రు.

బోధిసిత్వ్యుడ్రు ఈ విధంగా చాలా సింవత్సరాలపాట్టు లోకానికి ధర్మోపిదేశాల్లు చేసీ, ఎంతోవు ందికి తర్రు ణోపాయు ం చూ పాడ్రు.





విష్ణు కథ


బలిచక్రవర్తి సుతల లోకానికి చేరు కొని పాతాళ సామ్రాజ్యంగా ప్రతినిత్యం విష్ణు పాదాలను అర్చిస్తూ ఉన్నాడు. దేవతలకు స్వర్గమూ, దేవేంద్రుడికి స్వర్గాధిపత్యమూ తిరిగి లభించాయి.

బలి మూడే సుతలలోక ద్వారాన్ని వేత్ర దండాన్ని పట్టుకొని వామనరూపుడైన విష్ణువు కాపలా కాస్తుండగా, ఒకప్పుడు రావణుడు సుతలాన్ని జయించాలని వెళ్ళాడు. ఈ పొట్టి వాడు నన్నేం చేయగలడు అని ప్రవేశించబోగా, విష్ణుమూర్తి ఉన్నత ప్రమాణానికి భయంకర రూపంతో పెరిగి కాలిగోటితో రావణుణ్ణి చిమ్మాడు. ఆ విసురుకు రావణుడు లంకలో సొమ్మసిల్లి పడ్డాడు.

తాను సుభిక్షంగా పాలించిన భూమి మీద పంటలూ అవీ ఎలా ఉన్నాయో పరివేక్షించడానికి సంవత్సరానికొకసారి బలిచక్రవర్తి అదృశ్యంగా వస్తాడు. సస్యాలకు పుష్టినీ, జీర్ణకారిత్వాన్నీ, బలాన్నీ కలుగజేస్తాడు. కీటక, క్రిమి బాధలు లేకుండా కాపాడుతాడు. అతని రాకకు స్వాగతంగా దీపావళి పండుగ అతి వైభవంగా జరుగుతుంది. పుర్నాడు బలి పాడ్యమిగా బలిని భక్తితో పూజిస్తారు. వామనుడి త్రివిక్రమాకాశ విజయానికి గుర్తుగా ఆనందంతో ఆకాశదీపాన్ని పెడతారు.

దక్షిణ మహాసముద్రంలో బలిచక్రవర్తి భూమి మీదకు వచ్చే ద్వారంగా ఒక ద్వీపం ఏర్పడింది. అది బలిద్వీపంగా రూపొందింది.

బలిచక్రవర్తి వంశీకులైన పల్లవచక్రవర్తులు అతని పేరున మహాబలిపురాన్ని అత్యద్భుత శిల్ప సంపదలతో నిర్మించారు. కాంచీపురంలో ఉన్నతమైన త్రివిక్రమ వామనావతార శిల్పాన్ని నెలకొల్పారు.



బలిచక్రవర్తి కీర్తి చిరస్థాయిగా నిలిచింది. బలిచక్రవర్తి పాలనలో అణిగి మణిగి ఉండిన క్షత్రియులు క్రమంగా తలలెత్తి విజృంభించారు. బలంగల వాడిదే భూమి అయింది. రాజుల నిరంకుశ పాలనలో జనులు తల్లడిల్లిపోయారు.

అప్పుడు విష్ణుమూర్తి దశావతారాల్లో ఆరోదైన పరశురామావతారం ఎత్తి అడవుల్ని నరికినట్టుగా ఇరవైఒక్కసార్లు క్షత్రియుల్ని గండ్రగొడ్డలితో నిర్మూలించి, ఎప్పుడు ఏది అవసరమో అది సాధించడానికి అవతరిస్తూంటాడని నిరూపించాడు.

నాటి ధరాతలాన్నేలే రాజులందరిలోనూ మేటీ, నాయకుడూ, సామ్రాట్టూ అయిన హైహయ చక్రవర్తి కార్తవీర్యార్జునుడు సుదర్శనచక్రం అంశతో పుట్టాడు. ఒకానొక సమయంలో విష్ణుమూర్తి పాలకడలిలో శేషశయ్యపై యోగనిద్ర తీస్తూండగా శంఖచక్రాలు తమ తమ గొప్పలు చెప్పుకుని గర్వంతో వాదులాడుకున్నాయి.

"సహస్రకిరణుడైన సూర్యుణ్ణి తరిణ బట్టిన రజంతో విశ్వకర్మ నన్ను రూపొందించాడు. వెయ్యి కోణాలతో గిర్రున తిరుగుతూ బలవంతులైన అనేకమంది రాక్షసుల్ని నేనే కదా ఖండించింది! నన్ను ధరించి విష్ణుమూర్తి 'చక్రి' అని ఖ్యాతి పొందాడు! నీకు మల్లే ధ్వని తప్పితే మరేదీ చేతకాదు!" అని చక్రం పలికింది.

పాంచజన్య శంఖం, "ఔరా, చక్రమా! ఎంత పొగరుగా మాట్లాడావు! భూమ్మీద పొగరుబోతైన రాజుగా పుట్టు! విష్ణుమూర్తి ముని కుమారుడై కట్టెలుకొట్టే గొడ్డలి మాత్రంతో, నీ పొగరు అంత మొందిస్తాడు!" అని శపించింది.

శాపం పొందిన చక్రమే ఇప్పుడు కార్తవీర్యార్జునుడై పుట్టి హైహయ సామ్రాజ్యాన్ని నాలుగు చెరగులా విస్తరింపజేశాడు. అతడు భగవంతుని అవతారమైన దత్తాత్రేయుడి భక్తుడు, శిష్యుడు. అతని అనుగ్రహంతో అణిమాది సిద్ధుల్నీ, అనేక శక్తుల్నీ పొందాడు. అవసరమైనప్పుడు అనేక ఆయుధాలతో వెయ్యి చేతులు వస్తూండేవి ... అని సూత మహర్షి చెప్పగా, నైమిశారణ్య మునులు, "సూత మునీంద్రా! దత్తాత్రేయ చరిత్ర వినాలని కుతూహలపడుతున్నాము!" అని అన్నారు.

సూత మహాముని మునులకు దత్తాత్రేయ కథ చెప్పడం ప్రారంభించాడు:

అత్రివు హర్షికువూ ర్ర డికోసిం విష్ణి మశ్రు తలంచు తూ గొప్ప తపిస్సి చేశాడు .

ఇటు అటు బ్రహ్మా, వూహాశ్వర్ర లతో కలిసీ విష్ణువు ప్రత్యక్షమై, "అత్రివు హర్షీ! నేను నీకు దత్తు డిని అయ్యా ్యను ! వే వు వు గ్గరవూ ఒక్కటే కను క త్రివ్మూ ర్తుల అంశలతో నేను నీకు కొడు కునౌతాను ! ద త్తాత్రేయు డిగా పీలు వ బడతాను !" అని చెప్పి బ్రహ్మ వూహాశ్వర సిహీతంగా అంతర్థానవు య్యా ్యడు .

అదే సివు యు ంలో నారదు డు త్రివ్మూ ర్తుల అర్ధాంగు లవు ని గర్విస్తూ ్తన్న సిరస్వతి, లక్ష్మి, పార్వతు ల వు ందు అత్రివు హావు ని భార్య అనసూ యు పాతివ్రత్య వుహీవు సాటిలేనిదని సిహాతు కంగా నిరూ పీంచాడు . త్రిదేవీవ్మూ ర్తు లకు సాధ్యం కాని పనులు చేసింది అమె.

అనసూ యు గంగను వెడిస్తు ్తన్న పాపి పీశా చాలను నిర్మూ మ్మలించింది.


నారదు డిచ్చిన ఇను పి గు గ్గిళ్ళను కవు మ్మగా పిచనం చేసీ ఇచ్చింది. సూ ర్య య్యణ్ణి ఉదయ్రు ంచ కుండా చేసీన సు వు తిని ఒప్పించి, సూ ర్యోద యువ్మైతే చనిపోయిన ఆమె భర్తను అన సూ యు తిరిగి బ్రతికించింది.

దేవీవ్మూ ర్తులు వు గ్గరికీ అనసూ యు పై పిట్టరాని ఈర్ష్యపిట్టింది. భర్తలు రాగానే అనసూ యు న భంగిస్తూ ్చ రవు మ్మని పింపారు .

బ్రహ్మి విష్ణి వూహాశ్వర్ర లు యు తీశ్వర్ర ల వేషాలతో అత్రి ఆశ్రవూ నికి అతిథు లు గా వెళ్ళి భవతీభిక్షాందేహి అని నిలబడ్డారు.

అప్పిటికింకా అత్రివు హావు ని తపిస్సి వు గించి ఆశ్రవూ నికి చేరలేదు . అతిథి సిత్కార బాధ్యతలన్నీ అనసూ యు వీ దనే పెట్టి వెళ్ళాడు. అనసూ యు అతిథు లు గా యు తిరూ పిత్మైవచ్చిన త్రివ్మూ ర్తులకు అతిథి వు ర్యాదలు జరిపీ భోజనానికి కూర్చోవు న్నది.





అప్పుడు కపటయతులు ముగ్గురూ ఏకకంఠంతో, "ఓ సాధ్వీ! మాకొక విధమరాని నియమమున్నది – అది అది ..." అని నసుగుతూ, "నీవు నగ్నంగా వడ్డిస్తేనే గాని తినేదిలేదు!" అని అన్నారు.

అనసూయ, "అలాగా! సరే!" అంటూ వారిమీద నీళ్ళు చిలకరించింది. ముగ్గురు అతిథులూ ముద్దులొలికే ముగ్గురు పసి పాపలైపోయారు.

అనసూయకు మాతృత్వం పొంగివచ్చింది. పసివాళ్ళకు పాలబువ్వ మెత్తగా కలిపి తినిపించింది. ఒడిలో చేర్చుకొని లాలించి పాలిచ్చింది. త్రిమూర్తులు పసిపాపలై అనసూయ ఒడిలో కమ్మగా నిద్రలోకి జారిపోయారు.

అనసూయ ముగ్గుర్నీ ఉయ్యాలతొట్టిలో పరుండబెట్టి, "ముజ్జగాలేలే ముమ్మూర్తులు నా పాపలైనారు. అదృష్టం అంటే నాదే! బ్రహ్మాండమే వీళ్ళకు ఉయ్యాలతొట్టి, నాలుగు వేదాలే గొలుసులు, ఓంకార ప్రణవనాదమే జోలపాట!" అంటూ అత్యంత మధురంగా జోలపాడింది.

అప్పుడే ఆశ్రమంలోకి ఒక తెల్లని లేగ ఎద్దు ప్రవేశించి ద్వారం ముందు నిలబడి తలాడిస్తూ మువ్వల సవ్వడి చేసింది.

పెద్ద గరుడపక్షి రెక్కలల్లార్చుతూ ఆశ్రమం మీద తిరగసాగింది.

ఒక రాజహంస వికసిత పద్మాన్ని కరుచుకొని ఎగురుతూ వచ్చి గుమ్మం ముందు వాలింది.


ముద్దొచ్చే నాలుగు రంగుల కుక్క పిల్లలు తోకలాడిస్తూ, ఇంట్లోకి చొరబడ్డాయి. వాటికి తోడు ఒక నాగు పడగ విప్పి ఆడుతూ వచ్చింది.

అంతలో మహతి వీణపై నీలాంబరి రాగాన్ని పలికిస్తూ నారదుడూ, అతని వెనుక లక్ష్మి, సరస్వతి, పార్వతి వచ్చారు.

నారదుడు అనసూయతో, "అమ్మా ఈ ముగ్గురమ్మల భర్తలకు చెందిన ప్రాణులు గుమ్మంలో కనిపిస్తూంటే, వాళ్ళిక్కడే ఉంటారని ఇలా వచ్చారు. ఇప్పటికే భర్తల ఎడబాటు వల్ల విరహంతో తల్లడిల్లిపోతున్నారు. వారి భర్తల్ని వారికిప్పించు!" అన్నాడు.

అనసూయ ముగ్గురమ్మలకూ నమస్కరించి సవినయంగా, "తల్లులూ! ఆ ఊయలలో పసివారే మీ వారైతే తీసుకెళ్ళండమ్మా!" అన్నది.

దేవీమూర్తులు ముగ్గురూ నివ్వెరబోయి చూశారు. పసివారు ముగ్గురూ ఒక్కలాగే ఉన్నారు. ఒకటిగా నిద్రపోతున్నారు. లక్ష్మి



పార్వతి సరస్వతులు తటపటాయిస్తుంటే, నారదుడు, ''ఎవరి భర్తను వారు ఎరక్కపోవడమేమిటి? సిగ్గుపడకండమ్మా. త్వరగా తీసుకోండమ్మా!'' అంటూ తొందరచెయ్యగా, ఒక్కొక్కరొక పిల్లవాణ్ణి తీసుకున్నారు.

పిల్లవాళ్ళు ముగ్గురూ ఒక్కసారిగా త్రిమూర్తులుగా నిలబడ్డారు. సరస్వతి శివుణ్ణి, లక్ష్మి బ్రహ్మను, పార్వతి విష్ణుమూర్తిని తీసుకున్నట్టు అప్పుడు తెలిసింది. ముగ్గురమ్మలూ సిగ్గుపడుతూ దూరంగా వెళ్ళి నిల్చున్నారు. అప్పుడు బ్రహ్మ విష్ణు మహేశ్వరులు పరస్పరంగా కలిసిపోయే లాగ అంటిపెట్టుకొని నిల్చున్నారు.

అదే సమయానికి అత్రి ఇంటికి చేరుకున్నాడు. తన ఇంట త్రిమూర్తులను చూసి చేతులు జోడిస్తున్నంతలో, బ్రహ్మ విష్ణు మహేశ్వరులు కలిసిపోయి, ఒకే ఒక మూర్తిగా దత్తాత్రేయుడు రూపొందాడు.

మధ్య విష్ణువూ ఇటు అటు బ్రహ్మ మహేశ్వరుల ముఖాలతో, ఆరు చేతులతో శంఖ, చక్ర, గదా పద్మాలు, త్రిశూలం కమండలంతో, భుజాన వ్రేలాడే జోలెలో భిక్షాపాత్రతో, త్రిమూర్తుల సమ్మేళన మూర్తిగా విష్ణువు దత్తాత్రేయావతారంతో అత్రి, అనసూయల కుమారుడైనాడు.

నారదుడు నాదనామ క్రియా రాగంతో వీణ మ్రోగిస్తూ దత్తాత్రేయుణ్ణి స్తుతించాడు. శివుని వాహనమైన నంది ధూడ ఎద్దుగా అతని వెనుక ఉంటుంది. నాలుగు వేదాలు నాలుగు కుక్కలరూపుతో వెంట ఉంటాయి. సర్పము, గ్రద్ద, హంస పరిసరాల్లో సంచరిస్తుంటాయి. దత్తాత్రేయుడు మహర్షిగా సదా వనాల్లో తిరుగుతూ ఏకాంతంగా ఆత్మానుసంధానంలో ఉంటాడు. అనేక దివ్యశక్తులను, సిద్ధులను ప్రసాదించే దత్తాత్రేయుణ్ణి మునులు, సిద్ధులు, జ్ఞానులు సదా ఆరాధిస్తుంటారు. హైహయ రాజవంశానికి ఆరాధ్యదైవంగా పూజింపబడ్డాడు.

కార్తవీర్యార్జునుడు దత్తాత్రేయుణ్ణి అర్చించి మహాబలసంపన్నుడై, సైన్యాలతో విజయయాత్రలు బయలుదేరాడు.

జమదగ్ని మహర్షి కుమారుల్లో రాముడు చివరివాడు. ఎప్పుడూ గొడ్డలి పట్టి తిరుగుతూ ఆశ్రమాలూ, జనపదాలూ నిర్మించడానికీ, భూమిని సాగు చేయడానికీ అనుకూలంగా అరణ్యాలు నరుకుతూండడమే అతని పని. హిమాలయాల్లో తపస్సు చేసి శివుణ్ణి మెప్పించాడు. శివుడు అతనికి గొప్ప ప్రభావంగల పరశువును ప్రసాదించాడు. ఆ గొడ్డలిని ధరించి పరశురాముడు అని పేరు పొందాడు.

భ గ్ర సింతతి వాడవడం వల్ల భార్గవరాము డు అని కూడా పేలు వబడ్డాడు .

ఒకప్పుడు పిరశు రాము డి తల్లి రేణు కాదేవి నదికి వెళ్ళి ఎంతసేపటికీ రాలేదు. జవు దగ్ని దివ్యద ష్టితో భార్య ఏం చేస్తోందో చూ శాడు . చిత్రరథు డనే ఒక గంధర్వ్వడు అప్సిరసిలతో జలక్రీడ చేస్తూంటే, రేణు క ఆ విలాసాన్ని మైమరచి చూస్తూ ఉండిపోయింది. జమ దగ్నికి కోపిం వచ్చింది.

భార్య వచ్చాక కువూ ళ్ళను పీలిచి తల్లి తల నరకవు న్నాడు . పిరశు రాము ని అన్నలు అంత పిని చే యు లేక పొయూ రు . అడవి ను ంచి వచ్చినపిరశు రాము డితో జవు దగ్ని, "నీ అన్నల తలలనూ , వీ అవు ్మ తలనూ నరు కు!" అని అన్నాడు .

పిరశు రాము డు వూ రాడకుండా తండ్రి ఆజ్ఞను శిరసావహించి, ఒకవేటు స అన్నలనూ , తల్లినీ తెగటార్చాడు .

జవు దగ్ని పిరశు రాముణ్ణి వె చ్చుకొని ఏం కావాలో కోర్రు కోవు న్నాడు .


''అన్నల్నీ, అవు ్మనూ బ్రతికించు !'' అన్నాడు పిరశు రాము డు .

జవు దగ్ని అలాగే వాళ్ళను బ్రతికించాడు . తన తపావు హీవు పిట్ల పిరశు రాము డికి గల విశ్వాసానికీ, పిూ క్ష్మబు ద్ధికీ జవు దగ్ని ఎంత గానో సింతసించి, ''పిరశు రావూ ! నీమూకారణ జన్ము డివి. చిరంజీవిగా ఉంటావ్!'' అని ఆశీర్వదించాడు .

కార్త వీర్యార్జు ను డు విజయ యూ త్ర ముగించి తన రాజధాని వూ హిష్మితీ నగరానికి వెళ్తున్న దారిలో, జవు దగ్ని ఆశ్రవు ం తగిలింది. అప్పుడు రాజూ, పిరివారవూ , సైన్యాలూ ఆకలితో ఉన్నారు .

జవు దగ్ని కావు ధేను మూఅంశగల తన హేూ వు ధేను మూవూ లంగా వారందరికీగొప్ప విందు చేశాడు . ఆ ఆమూది కావలిస్తే అది ఎంత మందికైనా ఇస్తుంది. కార్తవీర్య డు అలాంటిది తన దగ్గర ఉంటే సైన్యాలకు తిండి సివు స్య లేకుండా అన్ని విధాలా ఉపి కరించు కో వచ్చుననే దు రాశతో సైనికులకు ఆమూను వూ హిష్మితి నగరానికి తోలు కురవ్మని ఆజ్ఞాపించాడు . అడ్డు వ చ్చిన జవు దగ్నిని వు ష్కిర్రుల్లైన సైనికులు నేలకు త్రోసి ఆమూను ఈడ్చుకెళ్ళారు.





తల్లి తండ్రులకు ఒక్కగానొక్క కూతురైన ఐదేళ్ళ సురేఖ చాలా తెలివిగల పిల్ల. ఎప్పుడూ చురుగ్గా, అల్లరిగా ఇల్లంతా తిరుగుతూ ఉండేది.

ఒకనాటి రాత్రి సురేఖ తల్లి, ‘‘అమ్మా సురేఖా, పెరట్లోకి వెళ్ళి చీపురు తీసుకురా తల్లీ,’’ అన్నది.

‘‘పేరట్లో చీకటిగా ఉంటుంది. నాకు భయం. నేను వెళ్ళను,’’ అన్నది సురేఖ.

తల్లి చిన్నగా నవ్వుతూ, ‘‘చీకటిని చూసి భయపడకూడదు చిట్టీ. అక్కడ విఘ్నేశ్వరుడు ఉంటాడుగా. నీకేం భయం? అన్ని వేళలా విఘ్నేశ్వరుడు అందరికీ తోడుగా, రక్షగా ఉంటాడు కదా?’’ అన్నది.

రేఖ తల్లికేసి రెప్పలల్లాడిస్తూ చూస్తూ, ‘‘నిజంగానే విఘ్నేశ్వరుడు అక్కడ ఉన్నాడంటావా?’’ అని అడిగింది ఆశ్చర్యంగా.

‘‘తప్పకుండా ఉన్నాడు. అక్కడేకాదు; అన్ని చోట్లా ఉన్నాడు. వేడుకున్నప్పుడు మన అవసరాలు తీర్చడానికి సిద్ధంగా ఉంటాడు,’’ అన్నది తల్లి కూతురికి ధైర్యం కలిగించడానికి.

సురేఖ కొంతసేపు మౌనంగా ఆలోచించి, చరచరా పెరటి తలుపు వరకు వెళ్ళి, దాన్ని కొద్దిగా తెరిచి, చేయి వెలుపలికి చాపి, ‘‘విఘ్నేశ్వరా, నువ్వు నిజంగానే అక్కడ గనక ఉన్నట్టయితే, అక్కడున్న చీపురు కాస్త తీసి అందివ్వవా?’’ అన్నది.

వివిధ దేశాల కథలు: కొరియా కథ

తిరిగివచ్చిన వజ్రం

ఒకానొక నగరంలో ఒక వజ్రాలవ్యాపారి ఉండేవాడు. అతడు మహా మోసగాడు. సొంత నగరవాసులను మోసగించే సాహసం చేయలేక పోయేవాడు. అయితే, దూర ప్రాంతాల నుంచి తన దుకాణానికి వచ్చే వారిని మాయమాటలతో సొంతం దోచుకునిగాని పంపేవాడు కాడు.

ఒకరోజు ఒక వృద్ధుడు అతడి దుకాణానికి వచ్చాడు. వ్యాపారి ఎప్పటిలాగే దొంగనవ్వు నవ్వుతూ ఆహ్వానించాడు.

''నా మనవరాలికి పెళ్ళి కాబోతోంది. ఆమె అంటే నాకెంతో ఇష్టం. ఆమెకు ఒక వజ్రం కానుకగా ఇవ్వాలనుకుంటున్నాను. అయితే, నా వద్ద ఐదు వందల వెండినాణాలే ఉన్నాయి. ఆ ధరకు నీవద్ద ఏదైనా వజ్రం ఉందా? నేను వచ్చిన ఓడ మరో గంటలో బయలుదేరనుంది. ఇతర దుకాణాలకు వెళ్ళే సమయం లేదు,'' అన్నాడు వృద్ధుడు.

''ఐదు వందల వెండి నాణాలకు నువ్వెక్కడికి వెళ్ళినా వజ్రం లభించదు. అయినా, నీ మనవరాలి పట్లనీకున్న అభిమానం చాలా గొప్పది. అందువల్ల నీవద్ద ఉన్న నాణాలకు నేనొక చక్కటి వజ్రం ఇస్తాను,'' అంటూ వ్యాపారి మిలమిలా మెరుస్తున్న ఒక గాజుముక్కను తీసి వృద్ధుడికి ఇచ్చాడు.

వ్యాపారి గాజుముక్కను వజ్రం అని చెప్పి తనను మోసం చేశాడని గ్రహించని వృద్ధుడు, సంతోషంగా దానిని దుస్తుల్లో దాచుకుని ఓడకేసి బయలుదేరాడు.

ఐదేళ్ళు గడిచి పోయాయి. ఒకనాడు అదే దుకాణానికి ఒక యువకుడు వచ్చాడు. వ్యాపారి ఆప్యాయంగా నవ్వుతూ ఆహ్వానించాడు.

''మా పూర్వులు మా పట్టణంలోని రాజవంశానికి చెందినవాళ్ళు. మా తాతగారు కూడా గొప్ప ధనవంతుడు. కాని ఇప్పుడు కాలం మారింది. ఉన్నదంతా పోగొట్టుకున్నాము. మా ఇంట్లో ఉన్న విలువైన ఆభరణాలనూ, వస్తువులనూ అమ్ముకోవలసిన దుస్థితి ఏర్పడింది. ఇన్ని కష్టాలలోనూ, ఒక వజ్రాన్ని మాత్రం కాపాడుకుంటూ వచ్చాను. ఎందుకంటే అదంటే మా నాయనమ్మకు చాలా ఇష్టం. అయినా, ప్రస్తుతం దానిని కూడా అమ్ముకోవలసి వచ్చింది. దీన్ని కొనుక్కుంటావేమో చూడు. చౌకగా ఇచ్చేస్తాను,'' అన్నాడు వచ్చిన యువకుడు.

ఆ మాటలతో వజ్రాల వ్యాపారి కళ్ళు ఆనందంతో మెరిశాయి. చితికిపోయిన రాజకుటుంబాలకు చెందిన వాళ్ళు అవసరం కొద్దీ, బంగారాన్ని రాగిధరకు అమ్ముతారని అతనికి తెలుసు. ''ఏదీ ఆ వజ్రాన్ని చూపించు'' అన్నాడు వ్యాపారి ఆత్రంగా.



యువకుడు తన సంచీలోనుంచి చిన్న పెట్టెను తీసి, జాగ్రత్తగా తెరిచాడు. లోపల మిలమిలా మెరుస్తూ ఏదో కనిపించింది. వ్యాపారి దానిని ఆతృతగా తీసి చూశాడు. ఒక్క చూపులోనే అది వజ్రం కాదనీ, గాజు ముక్క అనీ అతడు గ్రహించాడు!

"చిత్రమే! నువ్వేదో భ్రమలో ఉన్నావు. ఇది వజ్రం కాదు. గాజు ముక్క," అన్నాడు వ్యాపారి.

"హాస్యమాడుతున్నావా ఏం? మాకు వారసత్వంగా లభించిన అమూల్యమైన వజ్రం ఇది! దీని విలువ నీకు తెలియడం లేదు. నువ్వు దీనికి సరైన విలువకట్టక పోతే, ఆపని మరెవరైనా చేయగలరు," అన్నాడు యువకుడు దృఢమైన కంఠస్వరంతో.

"అలాగా! మరి వాళ్ళ దగ్గరికే వెళ్ళలేక పోయావా?" అని అడిగాడు వ్యాపారి.

"అంటే, ఇది అసలైన వజ్రం అని నీకు నమ్మకం లేదన్న మాట! అంతే కదా? కావాలంటే ఇప్పుడే నేను దీనిని సరిగ్గా విలువ కట్టగల వర్తకుడి దగ్గరికి తీసుకువెళ్ళి, న్యాయమైన ధరకు విక్రయించగలను. కానీ, నేనలా చేస్తే, ఇది అపూర్వ వజ్రమన్న సంగతి నీకు తెలియకుండా పోతుంది. ఒకటి చేద్దాం. దీన్ని నువ్వు కొనవద్దు. అయితే నీ దుకాణంలోనే ఉంచు. దీన్ని మంచి ధరకు అమ్మితే పైకం నాకివ్వు," అన్నాడు యువకుడు.

ఎవడో వచ్చి తన సమయం వృథా చేస్తున్నాడని వ్యాపారి విసుగుచెందాడు. ఎలాగైనా యువకుణ్ణి వదిలించుకుంటే చాలన్న ఉద్దేశంతో, అతని షరతుకు అంగీకరించి, "ఎంతకు అమ్మమంటావేమిటి?" అని అడిగాడు.

"వెయ్యి వెండి నాణాలకు! అయితే, తొందరేం లేదు. ఆ ధర పలికితేనే అమ్ము. నేను ఆరు నెలల తరవాత వస్తాను," అంటూ యువకుడు అక్కణ్ణించి హడావుడిగా వెళ్ళిపోయాడు.

వ్యాపారి, పీడ వదిలిందన్నట్టు పెద్దగా నిట్టూర్చి, ఆ గాజుముక్కను నగల పెట్టెలోని ఒక మూలకు విసిరివేశాడు.

ఐదు నెలలు గడిచాయి. ఒకనాడు రాజకుటుంబానికి చెందిన వ్యక్తిలా ఠీవిగా ఒక పెద్దమనిషి వ్యాపారి నగల దుకాణంలోకి అడుగుపెట్టాడు. వ్యాపారి ఆయన్ను గౌరవంగా లోపలికి ఆహ్వానించాడు.

"శ్రీమార్గె యువరాణి, మా దగ్గరి బంధువు. ఆమెకు త్వరలో వివాహం జరగబోతోంది. ఆమె కోసం ప్రత్యేకమైన వజ్రాల కోసం వచ్చాను," అన్నాడు ఆ పెద్దమనిషి.

వ్యాపారి పరమ సంతోషంగా దుకాణంలోని వజ్రాలన్నిటినీ చూపాడు. వాటిని చూసి పెదవి విరిచిన ఆ పెద్దమనిషి, "ఇలాంటివి ఇప్పుడే కొనేశాను. ఇంకేమైనా ఉంటే చూపించు," అన్నాడు.

వ్యాపారి ఏం చేయడానికీ తోచక తీవ్రంగా ఆలోచించసాగాడు.

పెద్దమనిషి చూపులు హఠాత్తుగా యువకుడు ఇచ్చివెళ్ళిన గాజుముక్క మీద పడ్డాయి. ఆ క్షణమే ఆయన కళ్ళు ఆనందంతో మెరిశాయి. "ఇలాంటి అరుదైన వజ్రం కోసమే వెతుకుతున్నాను. అఖరికి లభించింది. అయినా

దీన్ని మొదటే ఎందుకు చూపక పోయావూ?'' అన్నాడు చిరాకు నటిస్తూ.

''దాన్ని మరొక ఖాతాదారుకు ఇస్తానని మాట ఇచ్చాను. అందుకే చూపలేదు,'' అన్నాడు వ్యాపారి తెలివిగా. అయినా లోలోపల అతడికి చెప్పలేనంత ఆశ్చర్యం కలిగింది.

ఒకటి, ఈ పేదమనిషి వజ్రాల గురించి ఏమాత్రం తెలియని అమాయకుడైనా ఉండాలి. లేదా తను కొన్ని రకాల వజ్రాల గురించి అసలు తెలియని వాడైనా ఉండాలి, అనుకున్నాడు!

''దీనికి ఆ పేదమనిషి ఎంత ధర ఇస్తానన్నాడేమిటి?'' అని అడిగాడు వచ్చిన పేదమనిషి.

''రెండువేల వెండినాణాలు,'' అన్నాడు ఇదే మంచి సమయం అనుకుని వ్యాపారి.

''బావుంది. నేను మూడు వేలవెండి నాణాలు ఇస్తాను, సరేనా?'' అన్నాడు పేదమనిషి.

''అలాగే తీసుకోండి,'' అన్నాడు వ్యాపారి సంతోషంగా.

''ఇప్పుడే ఇవ్వను. వందనాణాలిచ్చి వెళతాను. మిగతా డబ్బుతో మరో వారంలో వచ్చి కొనుక్కు వెళతాను. నేను రాలేదంటే నా వంద నాణాలు వదులుకుంటాను. నువ్వా దాన్ని నీ పాత ఖాతాదారుకే అమ్ముకోవచ్చు,'' అన్నాడు పేదమనిషి.

వ్యాపారి ఆనందానికి హద్దుల్లేకుండా పోయింది. దాన్ని తనవద్ద వదిలి వెళ్ళిన యువకుడికి వెయ్యి వెండి నాణాలిచ్చినా తనకు రెండువేలు మిగులుతాయి. చాలా మంచి బేరం అని మురిసిపోతూ పేదమనిషి షరతుకు అంగీకరించాడు.

మరునాడు యువకుడు వచ్చి, ''నువ్వా వజ్రాన్ని ఇంకా విక్రయించలేదనుకుంటే దాన్ని తిప్పి ఇచ్చెయ్. శ్రీమార్గ రాజావారి బంధువు మా నగరంలోనే ఉన్నారని తెలిసింది. ఆయన అరుదైన వజ్రాల కోసం వెతుకుతున్నారట. నేను తప్పక ఆయనకు దీన్ని వెయ్యి వెండి నాణాలకు అమ్మగలను!'' అన్నాడు.

''దాన్ని ఎప్పుడో అమ్మేశాను. ఇదిగో వెయ్యి వెండి నాణాలు తీసుకో,'' అంటూ వ్యాపారి నాణాల మూట అందించాడు.

దాన్ని పుచ్చుకుని యువకుడు సంతోషంగా వెళ్ళిపోయాడు. వ్యాపారి రాజుగారి బంధువు మా ఎప్పుడు వస్తాడా? మూడు వేల వెండి నాణాలిచ్చి వజ్రాన్ని ఎప్పుడు కొనుక్కు వెళతాడా? అని రోజూ ఎదురు చూడసాగాడు. వారం గడిచింది. పది రోజులు వెళ్ళిపోయాయి. నెల అయింది. ఆ పేదమనిషి రాలేదు కాని ఒక ప్రయాణీకుడి ద్వారా ఆ యువకుడి నుంచి ఒక ఉత్తరం మాత్రం వచ్చింది. ''ఐదేళ్ళ క్రితం నువ్వా మా తాతయ్యకు అమ్మిన అదే వజ్రాన్నే, నేను నీకు ఇప్పుడు అమ్మాను. ఆయన ఇప్పుడు లేరు. అయినా దాన్ని మంచి లాభానికి నీకు అమ్మినందుకు నాకెంతో ఆనందంగా ఉంది. విలువైన నీ వస్తువు నీకు తిరిగి వచ్చినందుకు నువ్వా సంతోషంగానే ఉంటావనుకుంటాను?''



వ్యాపారి నెత్తీ, నోరూ మొత్తుకుంటూ భోరున విలపించసాగాడు.



దురాశ దుఃఖంచేటు

చాలాకాలం క్రితం ఒక గ్రావుంలో రంగయ్య అనే వైద్యుడొకడు ఉండేవాడు. వైద్యంలో ఘటికుడేగాని, వట్టి దురాశాపరుడు. వైద్యం కోసం తన వద్దకు వచ్చినవారిని, బీదాసాదా అని కూడా చూడకుండా, పెల్చి పిప్పిచేసు వాడు. ఊరివాళ్ళకు ఏదైనా జబ్బుచేసే అతని వద్దకు వెళ్ళాలంటే గుండెలు దడదడలాడేవి. కాని గత్యంతరం లేదు, చుట్టు పక్కల అయిదారామడల్లో సరి అయిన వైద్యుడు ఒకడూ లేడు.


అంతకు పూర్వం ఆ గ్రావుంలో మరో ఒకరిద్దరు వైద్యులు రంగయ్య తాకిడికి తట్టు కోలేక దూర గ్రావూలకు పారిపోయూరు.

ప్రజలను పీడించి రెండు చేతులా డబ్బు సంపాదిస్తున్నా రంగయ్యకు తనివి తీరలేదు. పైపెచ్చు, డబ్బు కూడినకొద్దీ ఆశ వురింత ఎక్కువ కాసాగింది. రోజులు గడిచేకొద్దీ చుట్టుపట్ల ఎక్కడా తనను మించిన వైద్యుడే కాదు, ధనవంతుడు కూడా లేడనిపించు కోవా లని అతని ఆశ.

ఆ ఊళ్ళోనే రావునాథం అనే ధనవంతుడు ఒకడుండేవాడు. అతను దయూదాక్షిణ్యాలు కలవాడు. ఊళ్ళో ఎవరికే ఆపద సంభవించినా స్వయంగా వెళ్ళి తన శక్తికొద్దీ ఆదుకునే వాడు. రావునాథం అంటే ఊళ్ళో అందరికీ గౌరవూ, గౌరవవూను.

కాని రంగయ్యకు వూత్రం అతనంటే వుహా వుంట. అతని వూలానే తనకు గ్రావు ప్రజల వుధ్య గౌరవ వుర్యాదలు లేకుండా పోతున్నాయని రంగయ్య ఉద్దేశం. ఎన్ని కుతంత్రాలు పన్ని కూడా రంగయ్యకు రావునాథాన్ని అణచి వెయ్యటం సాధ్యంకాలేదు. అయినా ఎలాగైనా దెబ్బ తీయాలని తగిన అవకాశం కోసం ఎదురు చూడసాగాడు.

అయితే ఒకనాడు రంగయ్యకు ఆ అవకాశం దొరికింది. రావునాథానికి గల ఒక్కగా నొక్క కొడుక్కు అకస్మాత్తుగా జబ్బుచేసింది. బిడ్డ చాలా బాధలో ఉన్నాడు. అది చూసి విల విలలాడిపోతూ రావునాథం రంగయ్యను పిలిపించాడు.



రంగయ్య వచ్చి బిడ్డను పరీక్షించి చూసీ, తీవ్రంగా ఆలోచిస్తూ, తల ఊపుతూ, "అయ్యా, ఇది రాజయోగ్యం, విషవ్యాధి. చికిత్స చెయ్యాలంటే శ్రమతోనూ, ఖర్చుతోనూ కూడిన పని," అన్నాడు.

రామనాథం రంగయ్య చేతులు పట్టుకుని, "రంగయ్యగారూ, నాకున్న సంతానం వీడొక్కడే. ఎంత శ్రమ అయినా సరే మీరే బిడ్డను బతికించాలి. మీ ఋణం ఉంచుకోను," అన్నాడు.

రంగయ్య సానుభూతి నటిస్తూ, "అయ్యా, తమ సంగతి నేనెరగనా? తమ కోసం ఎంత శ్రమ అయినా పడతాను. కాని ఈ చికిత్సకు మహా ఘృతం, అంటే నూటపదకొండు సంవత్సరాలనాటి నెయ్యి కావాలి. లేదా, స్వర్ణభస్మం తయారు చేయాలి. అందుకు మణుగు బంగారం కావాలి," అన్నాడు.

రామనాథం గుండెల్లో రాయి పడింది. రంగయ్య దుర్బుద్ధి అతనికి స్పష్టమవుతూనే ఉన్నది.

"నా ఆస్తంతా అమ్మినా మణుగు బంగారం రాదే! మీరే ఏదైనా దారి చూడండి, మీ మేలుంటుంది," అన్నాడు రామనాథం దీనంగా.

"ఈ రోగానికి మరో చికిత్స లేదు. ఆ తరవాత మీ ఇష్టం. ఆస్తి చూసుకుంటారో, మీ బిడ్డ ప్రాణమే చూసుకుంటారో మీరే నిర్ణయించుకోండి," అన్నాడు రంగయ్య నిర్దయగా.

రంగయ్యను బతిమాలి లాభం లేదు. అతనిది కసాయిగుండె. దైవం మీద భారం వేసీ, మణుగు బంగారం తెచ్చి ఇవ్వడానికి ఒప్పుకున్నాడు రామనాథం.

రామనాథం ఆస్తంతా హారతికర్పూరంలా ఇగిరిపోయింది.

రంగయ్య నాలుగు రోజులు రాత్రింబగళ్ళు కష్టపడ్డట్టే కనిపించింది. పిల్లవాడు మాత్రం బాగా కోలుకుని తిరగగలిగాడు.

రంగయ్య తనకు చేసిన ద్రోహం తలుచుకుని రామనాథం కడుపు మండిపోసాగింది. ఎలాగైనా ఇందుకు ప్రతీకారం చేసి రంగయ్య కళ్ళు తెరవాలనిపించింది. లేకపోతే రంగయ్య దురాశ ఇంకెన్ని కొంపలైనా ముంచవచ్చు.

రామనాథం తన భార్యనూ, కుమారుణ్ణీ తీసుకుని ఎక్కడికి వెళుతున్నదీ ఎవరికీ చెప్పకుండా ఊరు విడిచి ఎటో వెళ్ళిపోయాడు.

రామనాథం రంగయ్యమీద పగబట్టాడనీ, ఏదో ఒకరోజు రంగయ్య ఇల్లు కొల్లగొట్టబోతున్నాడనీ ఊళ్ళో పుకారు లేచింది. ఈ

పితూర్లను లేవదీసినవాడు రాఘునాథానికి నమ్మకస్తుడైన ఒక రైతు.

పితూర్లు విని రంగయ్య బెంబేలు పడిపోయాడు. అసలే కుగ్రామం. తన హితమూ కోరే మిత్రులు గ్రామంలో ఎవరూ లేరు. ఒక రాత్రంతా ఆలోచించి రంగయ్య ఒక నిర్ణయానికి వచ్చాడు – తన దగ్గిర ఉన్న బంగారమూ, ధనమూ పట్నానికి తీసుకుపోయి, ప్రభుత్వ ఖజానాలో దాచిపెట్టాలని.

తనకు బాగా తెలిసిన ఇద్దరు పాలెగాళ్ళను పిలుచుకుని, తన బంగారమూ, ధనమూ మూటగట్టుకుని, రంగయ్య ఉదయాన్నే పట్నం బయలుదేరాడు.


కొండమలుపు తిరగగానే రంగయ్యను దొంగలు అటకాయించారు. రంగయ్యకు గుండె జారిపోయింది. ఎదిరించటానికి కూడా వీలులేని పరిస్థితి. దొంగలు ఇరవై మంది దాకా ఉన్నారు.

వాళ్ళు రంగయ్యను ఒక కొండగుహలో బంధించారు. కాని వాళ్ళు తన దగ్గిర ఉన్న బంగారాన్నీ, డబ్బునూ దోచుకోక పోవటం చూసి రంగయ్య ఆశ్చర్యపడ్డాడు. అతను గుహబయట కాపలా ఉన్న దొంగను పిలిచి, ''నా వద్ద కొద్దిగా డబ్బున్నది. దాన్ని పుచ్చుకుని నన్ను వదిలెయ్యరాదూ?'' అని అడిగాడు.

''నాయకుడి ఆజ్ఞ లేదు,'' అన్నాడు దొంగ పెడసరంగా.

''పోనీ, కూడూ నీరూ అన్నా ఇస్తారా? లేక నన్ను మాడ్చి చంపుస్తారా?'' అన్నాడు రంగయ్య.

''ధర ఇచ్చుకుంటే ఏది కావాలంటే అది తెచ్చిస్తాను,'' అన్నాడు దొంగ.



"ఎంత ఇవ్వాలి?" అని రంగయ్య అడిగాడు.

"కూటికి లక్ష, నీళ్ళకు యాభై లక్షల వరహాలు," అన్నాడు దొంగ.

రంగయ్య అదిరిపడ్డాడు. "లక్షా? ఇదేం కుట్ర! ఎంత దురన్యాయం! కూడుకు లక్ష వరహాలా?" అని అతను కోపంతో పళ్ళు కొరికాడు.

"న్యాయమో, అన్యాయమో! దాని ధర అదీ. ఆ తరవాత మీ ఇష్టం. డబ్బే కావాలో, కూడే కావాలో మీరే నిర్ణయించుకోండి," అన్నాడు దొంగ నిర్లక్ష్యంగా.

రెండు రోజులపాటు రంగయ్య కూడూ, నీరూ లేకుండా గడిపాడు. రామనాథానికి ద్రోహం చేసినందుకు భగవంతుడు తనకు అలాటి శిక్ష కలిగించాడని అతనికి అనిపించింది. ఆకలి దహించుకుపోతున్నది. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి. తాను చచ్చినాక బంగారం ఎలాగూ దొంగలపాలే అవుతుంది. అంతకన్న ఇంత తిని తన ప్రాణాలు నిలుపుకోవటం మేలు.

దొంగను పిలిచి రంగయ్య తన అంగీకారాన్ని తెలిపాడు.

రెండు వారాలైనా పూర్తికాకముందే రంగయ్య దగ్గిర ఉన్న బంగారమూ, డబ్బూ హరించుకుపోయింది. ఇక ఒక ముద్ద అన్నం కోసమూ, గుక్కెడు నీళ్ళ కోసమూ తాను వాచిపోయే స్థితి ఏర్పడిందని తెలుసుకుని, రంగయ్య కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

అతను దొంగల నాయకుణ్ణి పిలిపించి, దణ్ణం పెట్టి, తిండి కోసం దీనంగా ప్రార్థించాడు.

"కష్టాలలో ఉన్నవారి ఆస్తి హరించినప్పుడూ, గ్రామంలో ప్రజలను పీడించినప్పుడూ వాళ్ళు ఇలాగే బాధపడిఉంటారని తెలుసుకోలేకపోయావా, రంగయ్యా?" అని దొంగల నాయకుడు అడిగాడు.

ఆ కంఠస్వరాన్ని గుర్తించి రంగయ్య, "నన్ను క్షమించు, రామనాథం. దురాశ కొద్దీ మిమ్మల్నందరినీ పీడించాను. ప్రాణం విలువ ఇప్పుడే నాకు తెలిసి వచ్చింది," అంటూ వలవల ఏడ్చాడు.

రామనాథం రంగయ్యను ఊరడించి గ్రామానికి తీసుకుపోయాడు. అటు తరవాత రంగయ్య ఊరికి ఎంతో ఉపకారి అయ్యాడు. అందరి చేతా మంచివాడనిపించుకున్నాడు.



13

ఆర్య

అజ్ఞాత యువరాజు
విచిత్ర సాహస గాథ

శాంతిపురి రాజు శాంతిదేవుడు, సేనాధిపతి కుట్ర కారణంగా రాజ్యాన్ని కోల్పోయాడు. శిశువుగా వున్న యువరాజు అరణ్యం మధ్య జయానంద ముని ఆశ్రమంలో పెరగసాగాడు. రాజు శాంతిదేవుడు అరణ్యానికి వెళ్ళి పులులతో ఆడుకుంటూన్న తన కుమారుణ్ణి చూశాడు. మునిని కలుసుకుని తాను ఎవ్వరైనదీ చెప్పి, తరువాతి కర్తవ్యం గురించి చర్చించ సాగాడు.

అవును, నిజమే. యువరాజుకు ఎప్పుడో ఒప్పుడు అసలు సంగతి తెలియకపోదు.

అంతవరకు అతడు ఇక్కడ మీ రక్షణలో ఉండడమే క్షేమం.

నేను అక్కడ నెరవేర్చవలసిన బాధ్యతలు కొన్ని ఉన్నాయి.

ఏమిటవి, మహాప్రభూ!

వీరసింహుడు ప్రజలను పీడిస్తున్నాడు. ప్రజలు తిరగబడుతున్నారు.


ఆ సంగతి నాకు తెలుసు, ప్రభూ!

యువకులందరూ, ఒక వీరుడి నాయకత్వంలో కలిసికట్టుగా...

పోరాడుతున్నారు. ఆ వీరయువకుడి పేరు వసంతుడు. ఆలస్యమవుతున్నది. ఇక బయలుదేరుతాను.

తరువాత మళ్ళీ వచ్చి తమరిని దర్శిస్తాను. బిడ్డను చూస్తాను.

అలాగే, క్షేమంగా వెళ్ళిరా, మహారాజా!



ఈ ప్రదేశం చాలా సురక్షితమైనది. ఇక్కడే కొన్నాళ్ళుండి మన శిక్షణ కొనసాగించవచ్చు.

అలాగే, వసంతా.



సమాచారాన్ని సేకరించేవారు.

మనం గోవిందపురానికి వెళ్ళి బియ్యం కొల్లకొడదాం.

ఈ సంగతిని వెంటనే వసంతుడికి తెలియజేయాలి!




వీరసింహుడి సైనిక స్థావరానికి ముందున్న ఒక అరుగు మీద ఒక సన్యాసి కూర్చుని ఉండడం ఒక సైనికుడు గమనించాడు.
నమస్కారం. మహాత్మా, తమరు నా చేయిని చూసి


నా భవిష్యత్తు ఎలా వుంటుందో చెబుతారా స్వామీ.
అలాగే, నీ హస్తం చూపు నాయనా!


లోపలికిరా, నేను చేయి చూపించుకోవడం మరెవ్వరూ చూడకూడదు.
ఆహా! వీడినుంచి కొంత సమాచారం రాబట్టుకుంటాను.


సన్యాసి లేచి నిలబడి, లోపలికి అడుగువేయ బోతూండగా, ఆయన తల పైకప్పులోని ఒక మేకుకు తగలడంతో పెట్టుకున్న జుట్టుకాస్త ఊడిపోయింది.
ఎలాగైనా పారిపోవాలి!
ఏమిటీ! నువ్వు నిజమైన సన్యాసివి కావా? ఎవరు నువ్వు?


అతడు మారువేషంలో వచ్చిన వసంతుడు. పరుగు తీశాడు.
పట్టుకోండి వాణ్ణి. వాడొక గూఢచారి!


వసంతుడు దూరంగా వెళ్ళిపోయాడు. సైనికుడికి ఒక అశ్వికుడు ఎదురుపడ్డాడు.
పారిపోతున్న వాణ్ణి పట్టుకో, వాడు తిరుగుబాటుదారుల గూఢచారి. వెళ్ళు.
వాడి చేతికి దొరకకూడదు. అడ్డ దారిలో పారిపోతాను.


అశ్వికుడు ఒక కత్తివేటుతో సైనికుణ్ణి పడగొట్టాడు.
వేగంగా వెళ్ళి నదిని దాటు!


అశ్వికుడు అమిత వేగంతో నది పాయను దాటాడు.



నదీ ప్రవాహంలో కొట్టుమిట్టాడుతూ గట్టెక్కడానికి ప్రయత్నిస్తున్న వసంతుడికి చేయి అందించాడు.
రా, నా చేయి అందుకో! త్వరగా!



వసంతుడు గట్టు మీదికి వచ్చి తనను కాపాడిన వ్యక్తిని పరిశీలనగా చూశాడు. ముసుగు తొలగించడంతో ఆయన ముఖం స్పష్టంగా కనిపించింది.
మహా ప్రభూ!



తమరు ఇంతకు ముందు కూడా సమయానికి వచ్చి నా ప్రాణాలు రక్షించారుకదా? కృతజ్ఞతలు మహా ప్రభూ!
వసంతా! నీ ధైర్య సాహసాలు మెచ్చతగినవే, అయితే ఒక విషయం ...



నేనెవరైనదీ ఎవరికీ చెప్పకూడదు.
ఎందుకు చెప్పకూడదు ప్రభూ! తమరు తిరిగివచ్చి రాజ్యాన్ని కాపాడాలి.



అందుకు ఇది అనువైన సమయం కాదు. నువ్వు ఇక్కడి నుంచి నీ శత్రువులు రాకముందే తప్పించుకోవడం మంచిది.
తమ ఆజ్ఞను శిరసావహిస్తున్నాను ప్రభూ! తమ నుంచి మరిన్ని ఆజ్ఞల కోసం అనుక్షణం ఎదురు చూస్తుంటాను, ప్రభూ!
-(ఇంకావుంది)

పెట్రోలు పొదుపు చేద్దాం

వీణ ఒక ఖరీదైన అపార్టుమెంట్ కాంప్లెక్స్, గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్‌లో ఉంటోంది. అదే ఫ్లోర్‌లో మరో మూడు ఫ్లాట్స్ ఉన్నాయి. వాళ్ళకు కుడివైపున శ్రీ దత్త, ఎడమవైపున శ్రీ జార్జ్, ఎదురుగా ఉన్న ఫ్లాట్‌లో శ్రీ ఖాన తమ కుటుంబాలతో ఉంటున్నారు. నలుగురికీ కార్లు ఉన్నాయి. పక్కపక్కనే ఉన్న ఆఫీసులకు నలుగురూ కార్లలోనే వెళతారు.



అయినా, వీణ ఇటీవల ఒక వింత విషయం గమనించింది. ఆమె తండ్రి నెలలో ఒక వారం రోజులు మాత్రమే తన కారును ఉపయోగిస్తున్నాడు. మిగిలిన మూడు వారాలూ కారు గేరేజ్‌లోనే ఉంటోంది!

వీణకు చాలా ఆశ్చర్యం కలిగింది. ఈ విషయం గురించి స్నేహితులతో మాట్లాడింది. తన తండ్రి కారు తీసుకెళ్ళే ఆ వారం రోజుల్లో, పొరుగున ఉన్న మిగిలిన ముగ్గురు కూడా ఆయన కారులోనే వెళుతున్నట్టు తెలిసింది. మరుసటివారం దత్తాగారి కారులో జార్జ్, ఖానలతో పాటు తన తండ్రి కూడా వెళ్ళడం తెలిసింది. మూడో వారం జార్జిగారి కారులోనూ, నాలుగో వారం ఖానగారి కారులోనూ నలుగురూ కలిసి వెళుతున్నట్టు గ్రహించింది.

పెద్దలు ఎందుకిలా చేస్తున్నారో వీణకు అంతుబట్టలేదు. తండ్రిని కారణం అడిగింది. ఆయన నవ్వుతూ ఇలా వివరించాడు: "పెట్రోలు చాలా విలువైన ఇంధనం అని నీకు తెలుసు కదా? సరఫరా మరీ తక్కువ. మేము నలుగురం ఆఫీసులు పక్కపక్కగా ఉన్న ఒకే ప్రాంతానికి వెళుతున్నాం. అలాంటప్పుడు నలుగురం నాలుగు కార్లకు బదులు ఒకే కారును వాడడం వల్ల పెట్రోలు వాడకం బాగా తగ్గుతుంది. దాని ద్వారా డబ్బు కూడా బాగా ఆదా అవుతోంది. పైగా వాయు కాలుష్యాన్ని పెంచకుండా, పర్యావరణ పరిరక్షణకు మా వంతు కర్తవ్యం నిర్వహిస్తున్నాము! రోడ్ల మీద కార్ల రాకపోకలు తగ్గితే రద్దీ కూడా బాగా తగ్గుతుంది కదా!"

"అవును, నాన్నా! నిజంగానే, చాలా తెలివైన ఆలోచన!" అన్నది వీణ నవ్వుతూ.

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

విజ్ఞాన వీచికలు :

భాస్కరాచార్య



భాస్కరాచార్య ప్రసిద్ధ భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు . ఆయన కర్ణాటక ప్రాంతం సహ్యాద్రి పర్వత సమీపంలో క్రీ.శ. 1114వ సం. లో జన్మించాడు . ఆయన తండ్రి మహేశ్వర ఖగోళ శాస్త్రజ్ఞుడు .

తన ముప్పైయవయేట భాస్కరాచార్య 'సిద్ధాంత శిరోమణి' అనే ఉద్గ్రంథాన్ని రచించాడు . అందులో గణితానికీ, రేఖాగణితానికీ సంబంధించిన లీలావతితో సహా నాలుగు భాగాలున్నాయి . కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం, వర్గం, వర్గమూలాలు , ఘనపరిమాణం, ఘనమూలాలతో పాటు అంకెల క్రమ విధానం, భిన్నాలు , సున్న, మూడో విధి, రకరకాల ప్రస్తారాలు మొదలైనవి చాలా వివరంగా చూపబడ్డాయి .

మన పరిసరాలు :

కప్పల ఊరేగింపు

సమయానికి ఋతుపవనాలు రాక, వానలు రావడం ఆలస్యమైతే, వానల్నే నమ్ముకున్న గ్రామీణ ప్రజలు ఊరుకోరు . తర్కాన్ని పక్కన పెట్టి, వానలు కురవడానికి ఏవేవో పూజలు , పురస్కారాలు చేస్తూ, వింత వింత చిట్కాలను ఆచరిస్తూ ఉంటారు .

వానలు రప్పించడానికి ఒరిస్సా ప్రాంతంలోని కొన్ని గ్రామాలలో 'బెంగీ నానీ నాచా' అనే కప్ప ఊరేగింపు జరుపుతారు . దీన్ని జరపడం వల్ల వానలు కురుస్తాయని వాళ్ళు నమ్ముతారు .

ఒక కప్పను పట్టి కొత్త నీటికుండలో వేస్తారు . ఆ కుండను వెదురుకు మధ్య వేలాడగట్టి, వెదురు కొయ్యను చెరొకవైపున ఇద్దరు పట్టుకుని ముందు



నడుస్తారు. వాళ్ళ వెంట, పెద్దలూ, పిన్నలూ, స్త్రీలూ, పురుషులూ అంటూ గ్రామ ప్రజలందరూ ఊరేగింపుగా వెళతారు . ఊరేగింపు గుడిని చేరుకున్నాక, గుడిలో పూజలు చేస్తారు . ఆ తరవాత కప్పను , నదిలోకిగాని, చెరువులోకి గాని వదులుతారు . అది వానను వెతుక్కుంటూ వెళుతుందని వాళ్ళ విశ్వాసం!

విజ్ఞానం .... వినోదం .... వికాసం ....

మీకు తెలుసా?

కొనసాగుతూన్న వివక్షత!

ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలోనూ వనితలు అన్ని రంగాలలోనూ రాణిస్తూ, మగవారి లకు తామూ ఏమాత్రం తీసిపోమని ఋజువుచేస్తున్నారు.

అయితే, గ్రీకు దేశంలోని వక్షంట ఆధోస మఠా తన దేవాలయంలో మాత్రం-స్త్రీలను అనుమతించకుండా పాతకాలంనాటి ఆచారాన్ని ఇంకా కొనసాగిస్తున్నారు. ఈ నిషేధం ఒక్క స్త్రీలకే పరిమితం కాదు. జంతు మఠాకూ, పిపలకూ కూడా వర్తింపజేస్తున్నారు. అంటే, దేవాలయ అర్చకులకు ఏ రూపంలో ఉన్నా ఆడగాలి అసలు సోకకూడదన్న మాట! అంతటి వైరాగ్యం పాటిస్తున్నారు.

దేవాలయానికి మగవారిని అనుమతిస్తారు; కాని స్త్రీలు దరిదాపులకు రాకూడదు. కోడిపుంజులు రావచ్చు; కానీ పెట్టలు రాకూడదు. ఎద్దులు రావచ్చు; ఆవులు రాకూడదు. మగ గుర్రాలే తప్ప ఆడ గుర్రాలు రాకూడదు. ఈ కఠోర నియమాన్ని దాదాపు 700 సంవత్సరాల నుంచి పాటిస్తున్నారు.



లోకజ్ఞానం :

వారసత్వ స్థలాలు

1. హైదరాబాదు లోని చార్మినార్ దేనికి గుర్తుగా నిర్మించబడింది?





2. న్యూఢిల్లీలోని ఇండియా గేట భారత సైనికుల స్మారక కట్టడం. దానికి అదనంగా చేర్చిన మరొక స్మారక భవనం పేరేమిటి?

3. అమృతసర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణాన్ని ఒక సిక్కు గురు మొదలుపెట్టారంభించి, మరొక సిక్కు గురు మా పై ర్తిచేశారు. వారి పేర్లేమిటి?





4. హుమాయూన చక్రవర్తి సమాధిని ఆయన భార్య నిర్మించింది. ఆమె పేరేమిటి?

5. ముంబాయి తీర సమీప దీవిలో ఉన్న గుహల పేరేమిటి? ఆ గుహలను నిర్మించిన రాజవంశం ఏది?



(సమాధానాలు 78వ పేజీలో)

ఫోటో వ్యాఖ్యల పోటీ



ఈ ఫొటోలకు ఒక్క మాటలోగాని,
చిన్నవాక్యంలోగాని వ్యాఖ్యలు రాయగలరా?
రెండు వ్యాఖ్యలకూ సంబంధం ఉండాలి.



S. BALASUBRAMANIAN



ANANTHA PRABHAKARA DUTTA

వ్యాఖ్యలను కాంపిటీషన్ పోస్టుకార్డు పైన రాసి ఈ నెల 25వ తేదీలోగా మాకు అందేలా పంపాలి. పోటీ ఫలితాలు సేప్టెంబర్ 2004 సంచికలో ప్రచురిస్తాం. ఉత్తమమైన వ్యాఖ్యకు రూ. 100 బహుమానం.

ఫొటో వ్యాఖ్యల పోటీ: చందమామ, 82, డిఫెన్స్ ఆఫెసిర్స్ కాలనీ,
ఈకాట్టుతాంగల్, చెన్నయ్ - 600 097.

అభినందనలు

మే నెల పోటీ ఫలితాలు

అవని రేణు
స్టాఫ్ క్వార్టర్స్ ఎల్ - 14
కాకతీయ యూనివర్సిటీ
వరంగల్ - 506 009 (ఆం. ప్ర)

ఫొటో వ్యాఖ్యల పోటీ:





మొదటి ఫొటో : పరిశోధన ఒక యజ్ఞం!
రెండవ ఫొటో : పనిలో పూర్తి నిమగ్నం!

సమాధానాలు

1. హైదరాబాదు లో ప్లేగు వ్యాధిని నిర్మూలించినందుకు.
2. 1971 ఇండియా-పాక్ యుద్ధం అమరజవాన జ్యోతి.
3. గురు రాందాస్; గురు అర్జునదేవ.
4. హిమీదా బేగం.
5. ఎలిఫేంటా-రాష్ట్రకూటులు.

Printed and Published by B. Viswanatha Reddi at B.N.K. Press Pvt. Ltd., Chennai - 26 on behalf of Chandamama India Limited, No. 82, Defence Officers Colony, Ekkatuthangal, Chennai - 600 097. Editor : B. Viswanatha Reddi (Viswam)



చందమామ

నిర్వహిస్తున్న

"కలలు కందాం, రండి!" పోటీ

భారత రాష్ట్రపతి డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం పిల్లలతో ముచ్చటించేప్పుడల్లా, "దేశ భవిష్యత్తును గురించి గొప్పగా కలలు కనండి. నిరంతర కృషితో కన్న కలలను సాకారం చేసుకోండి," అంటూ పిల్లలకు ఉత్తేజం కలిగిస్తున్న విషయం మనకు తెలుసు. రిపబ్లిక్ దిన సందర్భంగా జనవరి 25వ తేదీ ఆయన దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ప్రసంగానంతరం కొందరు పిల్లల చేత ఒక ప్రమాణం చేయించారు. మన యువపాఠకుల కోసం పది అంశాల ఆ ప్రమాణం ఇక్కడ పొందుపరుస్తున్నాం:

1. నేను శ్రద్ధగా చదివి, అంకితభావంతో పనిచేస్తాను. చేసే ప్రతి పనిలోనూ నైపుణ్యం సాధిస్తాను.
2. కనీసం పదిమంది నిరక్షరాస్యులకైనా చదవడం, రాయడం నేర్పుతాను.
3. కనీసం పదిమొక్కలైనా నాటి వాటిని జాగ్రత్తగా పెంచే బాధ్యతను చేపడతాను.
4. గ్రామ సీమలకూ, పట్టణ ప్రాంతాలకూ వెళ్ళి అక్కడ తాగుడు, జూదం లాంటి దుర్వ్యసనాలకు లోనైన వారిలో కనీసం ఐదుగురినైనా, ఆ వ్యసనాల నుంచి శాశ్వతంగా బయటపడేలా చేస్తాను.
5. సాటి మనుషుల బాధలు పోగొట్టడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాను.
6. ఎలాంటి కుల మత భాషా భేదాలనూ పాటించను.
7. నిజాయితీగా ఉంటూ, అవినీతి రహిత సమాజం కోసం పాటుపడతాను.
8. ఆదర్శ పౌరుడిగా పెరిగి పెద్దవాడినై నా కుటుంబ గౌరవం పెంపొందడానికి కృషి చేస్తాను.
9. మానసిక, శారీరక వికలాంగులపట్ల స్నేహితుడిగా ఉంటూ, వాళ్ళు కూడా మన అందరిలాగే మామూలు జీవితం సాగించడానికి దోహదపడేలా శ్రమిస్తాను.
10. నా దేశ అభివృద్ధినీ, నా దేశ ప్రజలు సాధించే ఘన విజయాలనూ చూసి ఆనందిస్తూ, సగర్వంగా వాటిని చాటి చెబుతాను.

ఈ సందర్భంగా మన బాలబాలికలకు చందమామ ఒక వ్యాసరచన పోటీ నిర్వహిస్తోంది. పై పది అంశాలలో మీరు అధిక పక్షం ఎన్ని అంశాలు సాధించారు? వాటిని సాధించడానికి మీరు చేసిందేమిటి? ఒక్కొక్క అంశం గురించి ఒక్కొక్క పేరా రాసి – ఆ వ్యాసాన్ని ఆగస్ట్ **31**వ తేదీలోగా మాకు పంపండి. మూడు ఉత్తమ వ్యాసాలు నవంబర్ **2004** సంచికలో ప్రచురించబడతాయి.

నిబంధనలు కు:

• 8 నుంచి 15 ఏళ్ళలోపు పిల్లలు ఈ పోటీలో పాల్గొనవచ్చు. • తెలుగుతో సహా చందమామ ప్రచురింపబడుతున్న ఏ భాషలోనైనా ఎంట్రీలను పంపవచ్చు. ఒక్కొక్కరు ఒక్కొక్క ఎంట్రీని మాత్రమే పంపాలి. • ఎంట్రీ ఎవరి సాయం లేకుండా సొంతంగా రాయబడిందని పిల్లల తల్లితండ్రులు హామీ ఇవ్వాలి. • ఒక్కొక్కటి 50 పదాలకు మించకూడదు. • యోగ్యతాపత్రాలతో పాటు ఒక్కొక్క భాషలో వరుసగా రూ. 500లు, రూ. 250లు, రూ. 100లు నగదు బహుమతులు ఇవ్వబడతాయి. • ఒక్కొక్క ఎంట్రీతో పాటు కింది కూపన తప్పక జతచేయాలి. • ఎంట్రీలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2004. ఆలస్యంగా వచ్చే ఎంట్రీలు అంగీకరించబడవు

"కలలు కందాం, రండి!" పోటీ

పేరు : ------------------------------ వయస్సు : ------------- తరగతి : ------------------

పాఠశాల : --

ఇంటి చిరునామా : ---

పిన్‌కోడ్ : ఫోన్ నంబర్ :

------------------ శీర్షికతో పంపిస్తున్న ఈ వ్యాసాన్ని మా అబ్బాయి / అమ్మాయి ఎవరి సాయం లేకుండా సొంతంగా రాశాడు / రాసింది.

విద్యార్థి/విద్యార్థిని

తల్లి/తండ్రి

CHANDAMAMA (TELUGU) JULY 2004 REGD [illegible] (CCR)-590/03-05
REGD. WITH REGISTRAR OF NEWSPAPER FOR INDIA NO: 1114/57
LICENSED TO POST WITHOUT PREPAYMENT NO. [illegible]/03-05 FOREIGN [illegible]74/03-05